News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 01 | సంచిక :311 | ఖమ్మం | గురువారం,డిసెంబర్ 21, 2023 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# తెలంగాణ మొత్తం అప్పులు రూ.6,71,757 కోట్లు

- బడ్జెటేతర రుణాలు పేరుకుపోవడమే కారణం
- రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 27.8 శాతానికి అప్పులు!
- మెగా ప్రాజెక్టుల కోసం ఎస్పీవీల సృష్టి
- బడ్జెట్ వ్యయాల్లో రాష్ట్రానిది దేశంలో 17వ స్థానం
- మనకన్నా కింద పంజాబ్ రాష్ట్రం ఒక్కటే ఉంది
- 'ఉమ్మడి' పాలనలోనే రాష్ట్రంలో ఆస్తుల సృష్టి
- రెవెన్యూ రాబడుల్లో 34% రుణాల చెల్లింపులకే సరి
- దాదాపు 3 రెట్లు పెరిగిన వేతనాలు, పెన్షన్ల భారం
- బిల్లులను చెల్లించడానికే రూ.40,154 కోట్లు
- ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో ప్రభుత్వ శ్వేతపత్రం



సీకే న్యూస్ హైదరాబాద్ : కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులకుప్పగా మార్చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది. ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఖజానాలో చిల్లి గవ్వ లేకుండా చేసిందని ధ్వజమెత్తింది. 2014లో మిగులు రాష్ట్రంగా, దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణ.. ఇప్పుడు అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేసింది. బడ్జెటేతర రుణాలు పేరుకుపోవడమే ఈ దుస్థితికి కారణమని తెలిపింది. అప్పటి ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల రాష్ట్ర రుణభారం అక్షరాలా ఆరు లక్షల డెబ్బై ఒక్క వేల ఏడు వందల యాభై ఏడు కోట్ల రూపాయలకు చేరిందని పేర్కొంటూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్తు శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ శ్వేతపత్రాన్ని సభలో ప్రవేశ పెట్టారు. 2023 డిసెంబరు నాటికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణాలు, గ్యారంటీ రుణాలు, స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) కింద తీసుకున్న రుణాలు, నాన్-గ్యారంటీ రుణాలతో పాటు, ఏటా ప్రవేశపెట్టిన బడ్జెట్, ఆ బడ్జెట్‌లలో చేసిన వ్యయాలు, జీఎస్డీపీలో వాటి శాతాలను అందులో వివరించారు. రాష్ట్ర ఆవిర్భావం నాటికి ఎఫ్ఆర్బీఎంకు లోబడి తీసుకున్న బడ్జెట్ అప్పులు రూ.72,658 కోట్లు ఉండగా.. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో అప్పులు 14.4 శాతంగా నమోదయ్యాయని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించిన అంచనాల మేరకు.. రాష్ట్ర బడ్జెట్ అప్పులు రూ.3,89,673 కోట్లకు చేరాయని వివరించారు. అప్పులు ఇలా రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 27.8 శాతంగా నమోదు కావడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు.


**చెల్లింపుల భారం తడిసిమోపెడు**

రాష్ట్ర లక్ష్యాలను చేరుకోవడానికి అనుగుణంగా బడ్జెట్‌ల రూపకల్పన జరగలేదని.. రుణాలు విపరీతంగా చేయడం వల్ల చెల్లించాల్సిన అసలు, వడ్డీల భారం తడిసి మోపెడయిందని ప్రభుత్వం శ్వేతపత్రంలో తెలిపింది. వనరుల లభ్యత, వ్యయాల మధ్య భారీ వ్యత్యాసం ఉందని.. ఫలితంగా ఆర్బీఐ స్వల్పకాలిక రుణాలపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొందని పేర్కొన్నది. తెలంగాణ ప్రజలు మార్పు కోసం ఇచ్చిన ఆదేశాన్ని, తాము ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడానికి కృతనిశ్చయంతో ఉన్నట్లు స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లను బాధ్యతాయుతంగా, వివేకంతో, పారదర్శకంగా అధిగమిస్తామని పేర్కొంది. ఆ దిశగా వేసిన తొలి అడుగే.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై విడుదల చేసిన ఈ శ్వేత పత్రం అని వివరించింది.

**బలమైన పునాదులతో ప్రారంభమై..**

ఉమ్మడి రాష్ట్ర ఆస్తులు, కార్పొరేషన్ల విభజన అంశాలతో అనిశ్చితి నెలకొన్నప్పటికీ.. తెలంగాణ

వివరాలు 2లో..



## రాజకీయాల కోసం కాదు.. ప్రజల కోసమే ఆలోచిస్తున్నాం

- ప్రభుత్వ ఉద్యోగులనూ.. బ్యాంకులు ఎగవేతదారులుగా గుర్తించే దుస్థితికి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చింది
- శ్వేతపత్రంలోని లెక్కలన్నీ ఆర్బీఐ, కాగ్ నుంచి తీసుకున్నవే
- హరీశ్ వద్ద పనిచేసిన ఆర్థిక కార్యదర్శి సంతకం చేసిందే
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

సీకే న్యూస్ హైదరాబాద్ :పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎసకు రాష్ట్రాన్ని అప్పగించే నాటికి ఏడాదిలో సగటున 303 రోజుల అవసరాలకు నిధులు ఉండేవని, కానీ.. ప్రస్తుతం 30 రోజుల అవసరాలకు సరిపోయే నిధులు మాత్రమే ఉన్నాయని చెప్పారు. ఇదంతా సాక్షాత్తూ రిజర్వ్ బ్యాంకు వెల్లడించిన సమాచారమని అన్నారు. రోజువారీగా మనం ఎంత ఖర్చు పెడుతున్నాం, మన వద్ద ఎన్ని నిధుల నిల్వలు ఉన్నాయనే వివరాలు పేర్కొంటూ ఆర్బీఐ నుంచి ప్రతి రోజూ ఒక నివేదిక

వివరాలు 2లో..

## రోజువారీ ఖర్చులకూ డబ్బుల్లేవని చెప్పడం ద్వారా ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు?


- బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ దివాలా తీసిందని చెప్పడం సరికాదన్న అక్బరుద్దీన్
- రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలకు ఇలాంటివి చెప్పి తప్పుడు సంకేతాలు ఇవ్వవద్దని సూచన
- రాష్ట్రాలలా కేంద్రం కూడా అప్పులు చేసిందన్న అక్బరుద్దీన్



వివరాలు 2లో..

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై కృష్ణా నది యాజమాన్య బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు

- అనుమతులేకుండా రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించిందన్న తెలంగాణ
- తక్షణమే ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి
- ఈ మేరకు కేఆర్ఎంబీకి ఈఎన్సీ మురళీధరన్ లేఖ



సీకే న్యూస్ హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి లేకుండా రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించిందని కృష్ణా నది యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబీ) తెలంగాణ ప్రభుత్వం బుధవారం లేఖ రాసింది. ఈ మేరకు కేఆర్ఎంబీ చైర్మన్‌కు ఈఎన్సీ మురళీధరన్ ఈ లేఖను రాశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ఈఎన్సీ మురళీధరన్ ఫిర్యాదు చేశారు. ఎన్జీటీ ఉత్తర్వులు ఉల్లంఘించి మరీ పనులు చేస్తున్నారని ఈఎన్సీ తెలిపింది. రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. తక్షణమే ఈ ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించాలని ఈఎన్సీ విజ్ఞప్తి చేసింది.

## ఉత్తరాంధ్ర గడ్డపై టీడీపీ-జనసేన గర్జన

- దద్దరిల్లిన యువగళం ముగింపు సభ
- లక్షలాదిగా తరలివచ్చిన టీడీపీ శ్రేణులు
- భారీ స్థాయిలో పాల్గొన్న జనసేన కార్యకర్తలు
- 'పోలిపల్లి' వేదికపై బలపడ్డ 'పొత్తు' బంధం
- కిక్కిరిసిన ప్రాంగణం.. హైవేపై జన జాతర..
- పంచ్ డైలాగ్‌లతో జగన్‌కు లోకేశ్ చురకలు
- పొత్తు అవసరాన్ని నొక్కి చెప్పిన పవన్..
- సూటిగా, ఘాటుగా చంద్రబాబు ప్రసంగం
- 'పోలిపల్లి' వేదికపై బలపడ్డ 'పొత్తు' బంధం



ఉత్తరాంధ్ర ఉరిమింది. 'యువగళం-నవశకం' సభా వేదికపై నుంచి టీడీపీ సమర శంఖం పూరించింది. అటు లక్షలాదిగా తరలివచ్చిన పసుపు దండు.. ఇటు భారీగా పాల్గొన్న జన సైనికులు... ఊర్రూతలూగించిన నేతల ప్రసంగాలతో... 'తూర్పు తీరం' దద్దరిల్లింది. యువ గళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 226 రోజులపాటు పాదయాత్ర నిర్వహించిన లోకేశ్ దానిని విశాఖలో ముగించారు. ఈ సందర్భంగా విశాఖ నగర శివార్లలో ప్రతిపాదిత భోగాపురం విమానాశ్రయానికి సమీపంలోకి పోలిపల్లి గ్రామ పరిధిలో బుధవారం సాయంత్రం భారీ బహిరంగ సభ నిర్వహించారు. 'పాద యాత్రికుడు'... నారా లోకేశ్ పంచ్‌లతోపాటు ఆలోచింపజేసేలా ప్రసంగించి అందరినీ ఆకట్టుకున్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ సాధనకు రణభేరి మోగించి ఎన్నికల వేడి రగిలించారు.

## ఈ నెల 28 నుంచే రూ.500 కు గ్యాస్

- మహాలక్ష్మి పథకం కింద అందజేస్తామన్న ప్రభుత్వం
- కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కానుకగా ఏర్పాట్లు
- గైడ్ లైన్స్ సిద్ధం చేస్తున్న సివిల్ సప్లై శాఖ అధికారులు



సీకే న్యూస్ హైదరాబాద్ :మహాలక్ష్మి పథకం కింద ఈ నెల 28 నుంచే గ్యాస్ సిలిం డర్ ను రూ.500కు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్నికల

వివరాలు 2లో..

## శ్వేతపత్రాన్ని ఏపీ రిటైర్డ్ అధికారితో తయారు చేయించారు

- గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నివేదిక తయారు చేయించారన్న హరీశ్ రావు
- కరోనా కారణంగా ఎక్కువ అప్పులు తీసుకోవడానికి కేంద్రం అనుమతించిందని వెల్లడి
- కేంద్రం నుంచి నిధులు రానందువల్ల ఇబ్బంది కలిగిందని విమర్శ

వివరాలు 2లో..



## గ్రామీణ వృత్తులను కాపాడుకోవాలి




సీకే న్యూస్ హైదరాబాద్ :యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచం పల్లిలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటించారు. డిసెంబర్ 20వ తేదీ బుధవారం పోచంపల్లి పర్యటనకు వచ్చిన రాష్ట్రపతికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క

వివరాలు 2లో..

# తెలంగాణ మొత్తం అప్పులు రూ.6,71,757 కోట్లు

- మొదటి పేజీ తరువాయి

ఆర్థిక రంగం బలమైన పునాదులతో ప్రారంభమైందని వివరించింది. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, మిషన్ భగీరథ వంటి మెగా ప్రాజెక్టుల పేరుతో బడ్జెట్ వెలుపల రుణాలు తీసుకోవడం ప్రారంభించడంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సమూలంగా మారిందని ఆరోపించింది. ఈ మెగా క్యాపిటల్ ఇంటెన్సివ్ ప్రాజెక్టులను చేపట్టడానికి అవసరమైన వనరుల సమీకరణ కోసం స్పెషల్ పర్పస్ వెహికల్స్(ఎసపీవీ)లను సృష్టించారని.. ఎఫ్ఆర్‌బీఎం చట్టాన్ని 2020లో సవరించిన తర్వాత ప్రభుత్వం ఇచ్చే రుణ హామీల పరిమాణాన్ని రెవెన్యూ రాబడిలో 90% నుంచి 200 శాతానికి పెంచారని తెలిపింది. బడ్జెటేతర రుణాలను పెద్ద ఎత్తున సమీకరించడం, ఎస్పీవీలకు రాబడులు లేకపోవడం వల్ల ప్రభుత్వ హామీ(గ్యారంటీ) రుణాలను ప్రభుత్వమే బడ్జెట్ నుంచి చెల్లిస్తూ వస్తోందని వివరించింది. దీంతో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు నిధుల లభ్యత తగ్గిందని ఆందోళన వ్యక్తం చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ 10ఏళ్ల కాలంలో బడ్జెట్, బడ్జెటేతర రుణాల భారం అపారంగా పెరిగిందని, ఇది ఆర్థిక రంగంలో సంక్షోభాన్ని సృష్టించిందని ఆరోపించింది. ఖర్చులతో పోలిస్తే.. ఆదాయాల్లో పెరుగుదల లేకపోవడంతో ద్రవ్య లోటు పెరిగిందని వివరించింది.

### ఇదీ లెక్క..

రాష్ట్ర ఆవిర్భావం నాటికి రాష్ట్ర రుణం రూ.72,658 కోట్లు కాగా.. ఈ రుణం 2014-15 నుంచి 2022-23 వరకు మధ్య కాలంలో సగటున 24.5 శాతం చొప్పున పెరిగినట్లు ప్రభుత్వం శ్వేతపత్రంలో తెలిపింది. 2015-16లో రాష్ట్ర రుణాలు జీఎసడీపీలో 15.7 శాతమని, ఇది దేశంలోనే అత్యల్పమని.. కానీ, 2023-24లో అప్పుల శాతం జీఎసడీపీలో 27.8 శాతానికి పెరగనుందని పేర్కొన్నది. ఎఫ్ఆర్‌బీఎం నిబంధనల ప్రకారం రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 25 శాతం లోపే ఉండాలి. కానీ, ఆ పరిమితిని పాటించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించింది. ఎస్పీవీల హామీ రుణాలను కూడా కలుపుకొంటే జీఎసడీపీలో మొత్తం రుణాల శాతం 36.9కు పెరుగుతుందని ఆందోళన వెలిబుచ్చింది. రాష్ట్రంలోని 17 ఎస్పీవీల ద్వారా ప్రభుత్వ హామీతో రూ.1,85,029 కోట్ల రుణాలను సేకరించారని తెలిపింది. ఈ కేటగిరీలో మొత్తం బకాయిలు రూ.1,27,208 కోట్లు అని వివరించింది. చట్టబద్ధంగా, సాంకేతికంగా ఈ రుణాలు పుస్తకాలపై లేనప్పటికీ... రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. ఈ దృష్ట్యా దీనిని రాష్ట్ర రుణ భారంగానే పరిగణించాలని పేర్కొన్నది. ఇక 14 ఎస్పీవీల ద్వారా మరో రూ.1,18,557 కోట్ల రుణాలను ప్రభుత్వ హామీతో సేకరించారని, వీటిని ఎస్పీవీలే చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. వీటికి ఆదాయ వనరులు ఉన్నందున... అవే సంస్థలు అసలు, వడ్డీలను చెల్లిస్తాయని, ఈ కేటగిరీ కింద చెల్లించాల్సిన బకాయిలు రూ.95,462 కోట్లు ఉన్నాయని వివరించింది. ప్రభుత్వ హామీలు లేకుండా కార్పొరేషన్లు తీసుకున్న రుణాలు రూ.59,414 కోట్ల వరకు ఉన్నాయని, వీటిని ఆ సంస్థలే చెల్లిస్తాయని తెలిపింది. ఇలా ప్రభుత్వం ప్రత్యక్షంగా తీసుకున్న రుణాలు, ప్రభుత్వ హామీల ద్వారా, హామీలు లేకుండా తీసుకున్న రుణాలన్నీ కలిపి రూ.6,71,757 కోట్లకు చేరాయని వివరించింది. రుణాలను తిరిగి చెల్లించే భారం నానాటికి పెరుగుతోందని.. రాబడుల్లో సింహ భాగం ఈ చెల్లింపులకే పోతోందని ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. 2014-15లో అసలు, వడ్డీ చెల్లింపుల భారం రూ.6,954 కోట్లు ఉండగా.. 2023-24లో రూ.32,939 కోట్లకు చేరినట్టు వెల్లడించింది. ఇక, బీఆర్ఎస్ హయాంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లను పరిశీలిస్తే... వాస్తవ వ్యయాలు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రభుత్వం వివరించింది. 2021-22 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ వ్యయాలను దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే తెలంగాణ 79.3 శాతం వ్యయంతో 17వ స్థానంలో ఉందని విమర్శించింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత బడ్జెట్ అంచనాలు, వ్యయాల మధ్య 20 శాతం అంతరం ఉందని పేర్కొన్నది.

### 'ఉమ్మడి'లోనే తెలంగాణలో ఆస్తుల సృష్టి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 1956-57 నుంచి 2013-14 వరకు తెలంగాణలో రూ.4,98,053 కోట్లు ఖర్చు చేసి ఔటర్ రింగు రోడ్డు, రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వంటి మౌలిక సదుపాయాలను కల్పించారని ప్రభుత్వం శ్వేతపత్రంలో తెలిపింది. నాగార్జున సాగర్, జూరాల, కోయిల్‌సాగర్, దేవాదుల వంటి ప్రాజెక్టులు సహా ఐఐఐటీ, జిల్లాల్లో వర్సిటీలు, నిమ్స్, వైద్య కళాశాలలు, నాలుగు రిమ్స్ ఏర్పాటు చేసినట్లు వివరించింది.

### వేతన వ్యయం దాదాపు 3 రెట్లు

రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటికి.. జీతాలు, పెన్షన్ల వ్యయం దాదాపుగా మూడు రెట్లు పెరిగిందని ప్రభుత్వం వివరించింది. 2014-15లో ఈ వ్యయం రూ.17,130 కోట్లు ఉండగా... 2021-22 నాటికి రూ.48,809 కోట్లకు చేరిందని, ఇది మొత్తం రాబడిలో 38 శాతమని వివరించింది. 2023 డిసెంబరు 19 నాటికి రాష్ట్రంలో ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, సరఫరాదారులు, ఇతర బిల్లులు మొత్తం 4,78,168 వరకు పెండింగ్‌లో ఉన్నాయని..వాటిని చెల్లించేందుకు రూ.40,154 కోట్లు కావాలని వివరించింది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం ఓవర్ డ్రాఫ్టుపై ఆధారపడుతూ వచ్చిందని తెలిపింది. 2014-19 కాలంలో రాష్ట్రం రెవెన్యూ మిగులును నమోదు చేయగా, 2019-22లో జీతాలు, వడ్డీలు, సబ్సిడీలు వంటి చెల్లింపులను తీర్చడానికి రెవెన్యూ రాబడులు సరిపోలేదని తెలిపింది. ఇలా రెవెన్యూ లోటు ఏర్పడినప్పుడు ప్రభుత్వం అప్పులు చేయాల్సి వస్తుందని పేర్కొన్నది.

# రాజకీయాల కోసం కాదు.. ప్రజల కోసమే ఆలోచిస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి

వస్తుందని తెలిపారు. దీని ప్రకారం.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014-15 సంవత్సరంలో నిధుల నిల్వ 303 రోజులకు, 2020-21లో 122 రోజులకు సరపడా ఉండగా.. 2021-22లో 57 రోజులు, 2022-23లో 37 రోజులకు పరిస్థితి దిగజారిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అది 30 రోజులకు వచ్చిందని వివరించారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో ఏ అవసరానికీ అప్పులు చేయాల్సిన పరిస్థితి లేదని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఏ సంవత్సరమూ సగం రోజులకు కూడా సరిపడా నిధులు నిల్వలు లేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారని విమర్శించారు. రోజూ రిజర్వ్ బ్యాంకు దగ్గర నిల్చుని ఆర్థిక పరిస్థితి బాగాలేదంటూ అప్పులు అడుక్కునే పరిస్థితిని కల్పించారన్నారు. వాస్తవాలను కప్పిపుచ్చి గొప్పల కోసం దుబారా ఖర్చులు చేసి ఇవాళ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి తెచ్చారని ధ్వజమెత్తారు.

### వాస్తవాలను ప్రజలకు వివరించేందుకే..

ఉద్యోగుల చెక్కులు బౌన్స్ అయి.. బ్యాంకుల్లో వారికి అప్పులు పుట్టడం లేదని, వారిని బ్యాంకులు ఎగవేతదారులుగా చూసే దుస్థితికి తీసుకొచ్చారని మండిపడ్డారు. ప్రజలకు మంచి చేయాలని , అర్హులకు సంక్షేమ ఫలాలు అందించాలని, నిస్సహాయులకు అవకాశాలు కల్పించాలని.. బలమైన రాష్ట్రాన్ని నిర్మించి.. ప్రపంచంతో పోటీ పడేలా చేయాలనేది తమ ప్రయత్నమని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేస్తున్నది ఆరు గ్యారంటీలను ఎగవేసేందుకు కాదని, గత పాలకుల అవాస్తవాలు, అభూత కల్పనలను ప్రజలకు వివరించేందుకేనని అన్నారు. శ్వేతపత్రంపై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అభ్యంతరాలు లేవనెత్తిన నేపథ్యంలో.. సీఎం రేవంత్‌రెడ్డి వివరణ ఇచ్చారు. "దేనిని పరిగణనలోకి తీసుకుని నివేదిక తయారు చేశారంటూ ప్రతిపక్ష సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అనుమానాలను నివృత్తి చేయడం నా బాధ్యత. వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు పెట్టి తెలంగాణ రాక ముందు.. రాష్ట్రం ఏర్పడ్డాక.. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, వాస్తవాలను ప్రజలకు వివరించేందుకే శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నాం" అని తెలిపారు.

### తప్పును తప్పుగా చెప్పక తప్పదు

శ్వేతపత్రాల విడుదల కోసం వివిధ బడ్జెట్లను కొలమానంగా సమాచారం తీసుకున్నామని సీఎం రేవంత్ చెప్పారు. జీతాలు, పింఛన్లు, రెవెన్యూ ఖర్చుల కోసం కాగ్ నివేదికను, అప్పులు, అడ్వాన్సుల లెక్కల సమాచారం కోసం ఆర్‌బీఐ నివేదికలను తీసుకున్నామన్నారు. గొప్పలకు పోతే నష్టపోతామని, గత ప్రభుత్వ పాలనలోని లోపాలను ప్రజలు గుర్తించినందునే బీఆర్ఎసను ప్రతిపక్షంలో కూర్చోబెట్టి.. కాంగ్రెసకు అధికారం ఇచ్చారని తెలిపారు. ప్రజలకు నిజాలు చెప్పి ఉన్న పరిస్థితిని వివరిస్తామన్నారు. "పక్క రాష్ట్రం(ఆంధ్రా) వాళ్లతో నివేదిక తయారు చేయించామని హరీశ్‌రావు అంటున్నారు. ఇలా మాట్లాడటం మన రాష్ట్ర అధికారులను అవమానించడమే. గతంలో హరీశ్‌రావు మంత్రిగా ఉన్నప్పుడు ఆయన వద్ద పనిచేసిన ఆర్థికశాఖ కార్యదర్శి సంతకంతోనే నివేదిక తయారైంది. అనుమానం ఉంటే విచారణ చేసుకోవచ్చు. కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పుడు వేలాది మంది కలుస్తుంటారు. వారిని అగౌరవపరచడం, తక్కువ చేసి మాట్లాడటం తగదు. సీఎంగా ఉన్నప్పుడు కొన్ని సంస్థలు, వ్యవస్థల తరపున వ్యక్తులు కలుస్తారు. మీరు గతంలో దివంగత రాజశేఖరరెడ్డిని ఎందుకు కలిశారో, ఏం మాట్లాడారో నాకు తెలియదు" అని రేవంత్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తాను స్వయంగా బీజేపీ నేత కిషన్‌రెడ్డికి ఫోన్ చేశానని చెప్పారు. సిద్ధాంత పరంగా విభేదాలున్నా.. ప్రధానమంత్రితో అపాయింట్‌మెంట్ తీసుకోవాలని అడిగానన్నారు. రాష్ట్రానికి నిధులు తీసుకొచ్చేందుకు తానే చొరవ తీసుకుంటున్నానని, ఈ విషయంలో ఎలాంటి బేషజాలకు వెళ్లడం లేదన్నారు.

### కుర్చీ దక్కలేదనే దుఃఖం ఉంటుంది..

ప్రతిపక్ష సభ్యులకు అధికారం పోయిందనే బాధ ఉంటుందని, కొందరికి కుర్చీ కోసం ఆశపడి దక్కలేదనే దుఃఖం కూడా ఉంటుందని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. చరిత్రలో కూడా కుర్చీ కోసం ఔరంగజేబు లాంటివారు తండ్రిని తప్పించిన సంఘటనలు చూశామని, అధికార పక్షంపై దాడులు చేస్తామనే ఆలోచన వదులుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు వారి కుటుంబ తగాదాలను సభలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తాము స్వార్థ రాజకీయాలకు తావులేకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసమే పని చేస్తామని, కక్ష సాధింపులకు పాల్పడబోమని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్నారు. ఏకవ్యక్తి పాలనలా స్వీయ నిర్ణయాలు తీసుకోబోమని స్పష్టం చేశారు. ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజల ముందు ఉంచుతామని, అవసరమైన చోట అఖిలపక్ష సమావేశాలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తానని అన్నారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలను కలుపుకొనే ముందుకు వెళతామన్నారు.

### ఇంకా మంత్రి అనుకుంటున్నారు..

గత ప్రభుత్వం అనేక రకాల ఆర్థిక అవకతవకలకు పాల్పడిందని సీఎం రేవంత్ ధ్వజమెత్తారు. గతంలో సాగునీటి పారుదల, ఆర్థిక మంత్రిగా పని చేసిన హరీశ్‌రావు.. ఇప్పటికీ తానే మంత్రి అన్నట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. పదే పదే సమర్థించుకుని, అబద్ధాలతో సభను తప్పదోవ పట్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. తప్పుడు అంశాలను సరిదిద్దాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సాంకేతిక అనుమతులు ఎంత మొత్తానికి ఇచ్చారు? ఎంత మేర పనులు చేశారు? చెల్లింపులు ఎంత చేశారనేది చెప్పాల్సి ఉందన్నారు. ప్రాజెక్టు ఒప్పందం విలువ రూ. రూ.1,27872 కోట్లు అయితే.. అందులో..రూ.96,876 కోట్ల విలువ చేసే పనులు పూర్తి చేశారని తెలిపారు. చెల్లింపుల కోసం రాష్ట్ర బడ్జెట్ నుంచి రూ.32,076 కోట్లు, కార్పొరేషన్ లోన్ల ద్వారా రూ.61,616 కోట్లు తీసుకొచ్చారని, మొత్తమ్మీద రూ.90,425 కోట్ల చెల్లింపులు చేశారని రేవంత్ వివరించారు. ఇంకా రూ.3184 కోట్లు ప్రభుత్వం బకాయి ఉందన్నారు. కాళేశ్వరం అంచనాలు రూ.80 వేల కోట్లు అయితే.. రూ.లక్ష కోట్ల అవినీతి ఎక్కడ జరిగిందంటూ మాజీ మంత్రులు ప్రశ్నిస్తున్నారని, లెక్కలు చూశాక లక్ష ఎకరాలకు నీరందని విషయంపై కాగ్ నివేదిక ఇచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు అబద్ధాలతో వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. సత్యహరిశ్చంద్రుడే మరో జన్మ ఎత్తి సభలోకి వచ్చి ప్రవచనాలు చెబుతున్నట్లు హరీశ్‌రావు అవాస్తవాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టించారని చెప్పి.. తప్పును ఒప్పుకొని ప్రజలను క్షమాపణ కోరి ఉంటే గౌరవంగా ఉండేదన్నారు. కాగా, కేంద్ర సంప్రదాయేతర ఇంధన వనరుల శాఖ సహాయ మంత్రి భగవంత్ ఖూబా.. బుధవారం అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. మర్యాదపూర్వకంగానే ఈ భేటీ జరిగింది.

### కాంగ్రెస్ సృష్టించిన సంపదను తనఖా పెట్టారు

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన సంపదను తనఖా పెట్టి బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు తెచ్చిందని సీఎం రేవంత్ అన్నారు. ఉదాహరణకు కాంగ్రెస్ పాలనలో నిర్మించిన జూబ్లీ బస్టాండ్, మేడ్చల్, రాణిగంజ్ మరికొన్ని బస్టాండ్లను తనఖా పెట్టి రూ.2886.96 కోట్ల అప్పులు తెచ్చారని తెలిపారు. విద్యుత్తు సంస్థలు టీఎస్ జెన్‌కో రూ.2100 కోట్లు, ఎన్‌పీడీసీఎల్ రూ.2872 కోట్ల అప్పు తెచ్చాయన్నారు. అధికారిక లెక్కల ప్రకారం.. పదేళ్లలో తొమ్మిది బడ్జెట్లలో రూ.13.72 లక్షల కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. అయినా పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.4 వేల కోట్లు ఉన్నాయని, ఆరోగ్యశ్రీకి నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. హాస్టళ్లలో వంట వండే వారికి, మధ్యాహ్న భోజన కార్మికులకు, సచివాలయంలో పని చేసే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితిలో గత ప్రభుత్వం ఎందుకు ఉండాల్సి వచ్చిందన్నారు. బాసర ట్రిపుల్ ఐటీలో వసతులు లేవని, నాణ్యమైన భోజనం పెట్టడం లేదని విద్యార్థులు ఆందోళన చేస్తే ప్రభుత్వం మేమున్నామని ఎందుకు ముందుకు రాలేకపోయిందని ప్రశ్నించారు. ఉద్యోగులకు నెలా నెలా ఒకటో తేదీన వేతనాలు ఇవ్వలేకపోయారని ధ్వజమెత్తారు.

### బంగారు బాతును కోసుకు తిన్నారు

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పాలనలో 159 కి.మీ మేర 6వేల ఎకరాల భూసేకరణ చేసి.. రూ.6500 కోట్లతో ఓఆర్ఆర్ ఏర్పాటు చేస్తే.. దానిని రూ.7300 కోట్లకు కాంట్రాక్టరుకు అప్పగించారని సీఎం రేవంత్ అన్నారు. రూ.లక్ష కోట్ల విలువ చేసే ఆస్తిని బంగారు గుడ్లు పెట్టే బాతును కోసుకుతిన్నట్లు తిన్నారని మండిపడ్డారు. డిసెంబరు తరువాత పిలవాల్సిన మద్యం టెండర్లను నాలుగు నెలల ముందే పిలిచి దరఖాస్తుకు రూ.50 వేల వసూలు చేసి రూ.2500 కోట్ల ప్రజల సొమ్ము కొల్లగొట్టారని ఆరోపించారు. ఎంతో సంయమనంతో వాస్తవాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తుంటే.. సహకరించాల్సింది పోయి ఎదురుదాడి చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో దేన్నయినా అమలు చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన సమయంలో తొలి అసెంబ్లీ సమావేశాల్లో లక్షా 70 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, పరిపాలనా అవసరాల కోసం మరో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన కేసీఆర్.. ఎందుకు చేయలేకపోయారని నిలదీశారు. వాస్తవాలు వెల్లడిస్తే వాళ్లకు సిగ్గుపోతుందని, కానీ.. చెప్పకపోతే మన ప్రాణాలు పోయేలా ఉన్నాయని వ్యాఖ్యానించారు.

# ఉత్తరాంధ్ర గడ్డపై టీడీపీ-జనసేన గర్జన

'యువగళం-నవశకం' సభకు సుదూరాన ఉన్న రాయలసీమ నుంచి కూడా పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు తరలి వచ్చారు. వంద ఎకరాల పైబడి విస్తీర్ణం కలిగిన ప్రాంగణం సభ ప్రారంభానికి ముందే కిటకిటలాడింది. మైదానంలో స్థలం లేక వేలసంఖ్యలో కార్యకర్తలు బయట రోడ్లమీదే నిలబడిపోయారు. సమీపంలోని చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసిపోయి రాకపోకలు స్తంభించాయి. దీంతో ఐదారు కిలోమీటర్ల నుంచి పార్టీ కార్యకర్తలు సభాస్థలికి నడుచుకుంటూ వచ్చారు. కార్లు కదిలే దారిలేకపోవడంతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ కూడా సకాలంలో సభకు రాలేకపోయారు. వారిద్దరినీ గ్రామీణ రహదారుల మీదుగా తీసుకురావాల్సి వచ్చింది. మధ్యాహ్నం 3.30 గంటలకు సభా ప్రాంగణానికి రావాల్సిన ఈ ఇద్దరు నేతలు సాయంత్రం 5.30 గంటలకు చేరుకున్నారు. 6.30 గంటలకు ముగియాల్సిన సభ రాత్రి ఎనిమిదిన్నర వరకు కొనసాగింది. మైదానంలో చివర్లో ఉన్న కొద్దిమంది మినహా అత్యధికులు సభ ముగిసేంత వరకూ ప్రాంగణంలోనే ఉండిపోవడం విశేషం.

### తగ్గేదేలే... అన్న లోకేశ్

పాదయాత్ర సందర్భంగా లోకేశ్ పార్టీ శ్రేణులు, నాయకులతో పెంచుకొన్న అనుబంధానికి... ఆయనకు వచ్చిన ఆకర్షణకు ఈ సభ అద్దం పట్టింది. లోకేశ్ తన ప్రసంగంలో కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తావిస్తూ... వారికి తాను ఎలా అండగా ఉండబోతున్నదీ విపులంగా చెప్పారు. 'తగ్గేదే లే' అంటూ 'పుష్ప' సినిమాలో హీరో పాత్రను అభినయిస్తూ ఆయన చేసిన వ్యాఖ్య సభను చప్పట్లతో హోరెత్తించింది. 'అర్థమైందా రాజా' అంటూ జగన్‌కు మరో చురక అంటించారు. లోకేశ్ వేదికపైకి వచ్చినప్పుడు మొత్తం మైదానం ఈలలు, కేకలతో దద్దరిల్లింది.

### ప్రత్యేకంగా పవన్...

జనసేనాని పవన్ కల్యాణ్‌ను 'పవర్‌ఫుల్ పవనన్న' అని లోకేశ్ సంబోధించారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండాల్సిన అవసరాన్ని పవన్ వివరించారు. యువగళం ముగింపు నేపథ్యంలో ఏర్పాటుచేసిన సభ కావడంతో... లోకేశ్‌కు పవన్ ప్రాధాన్యమిచ్చారు. సినీ స్టార్‌గా తాను పాదయాత్ర చేయగలిగే పరిస్థితి లేదని, లోకేశ్‌కు మాత్రం ఆ అదృష్టం దక్కిందని ఆయన చమత్కరించారు. సుదీర్ఘ ప్రసంగాలు చేసే చంద్రబాబు ఈ సభలో అరగంటే మాట్లాడారు. పదునైన విమర్శలతో సూటిగా ఆయన చేసిన దాడి, లేవనెత్తిన అంశాలు అనేకసార్లు చప్పట్లు మోగించాయి.

### బలపడిన పొత్తు బంధం

తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య పొత్తు బంధాన్ని ఈ సభ మరింత బలోపేతం చేసింది. వేదికపై మొత్తం ఆరు వందల మంది నేతలకు చోటు కల్పించారు. ఇందులో నూట యాభై మంది జనసేన నేతలు కూడా ఉన్నారు. ముఖ్య నేతలు తమ ప్రసంగాల్లో రెండు పార్టీల మధ్య పొత్తు అవసరం, కలిసికట్టుగా పనిచేయాల్సిన ధర్మం గురించి బలంగా చెప్పారు. పవన్ ప్రసంగానికి టీడీపీ కార్యకర్తలు ఈలలు, కేకలతో స్పందిస్తే చంద్రబాబు, లోకేశ్ ప్రసంగాలకు జనసేన కార్యకర్తల నుంచి కూడా అదే మాదిరి ప్రతిస్పందన కనిపించింది. 2014 అసెంబ్లీ ఎన్నికల తర్వాత మొదటిసారి చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఒక బహిరంగ సభ వేదికను పంచుకొన్నారు. తమ పార్టీ సభకు వచ్చిన పవన్ కల్యాణ్‌ను చంద్రబాబు, లోకేశ్ స్వాగతించారు. పవన్‌కు చంద్రబాబు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

# గ్రామీణ వృత్తులను కాపాడుకోవాలి

- మొదటి పేజీ తరువాయి

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని రంజన్ వేవ్స్ సిల్క్ ఇండస్ట్రీని రాష్ట్రపతి సందర్శించి, పట్టు ధారాల తయారీ ప్రక్రియను పరిశీలించారు. బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన చేనేత థీమ్ పెవిలియన్ ను పరిశీలించారు. పోచంపల్లి ఇక్కత్ చీరలను, స్టాళ్లను కూడా పరిశీలించారు. అనంతరం 302 మంది చేనేత కార్మికులతో సమావేశమై రాష్ట్రపతి ప్రసంగించారు.

# రోజువారీ ఖర్చులకూ డబ్బుల్లేవని చెప్పడం ద్వారా ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు?

**హైదరాబాద్** :బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు అప్పులు పెరిగాయని, దివాలా తీసిందని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెప్పడంపై మజ్లిస్ పార్టీ నేత అక్బరుద్దీన్ ఒవైసీ స్పందించారు. తెలంగాణ దివాలా తీసిందని చెప్పడం ఏమాత్రం సరికాదన్నారు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలకు ఇలా చెప్పి తప్పుడు సంకేతాలు ఇవ్వవద్దని సూచించారు. రాష్ట్రాలలా కేంద్రం కూడా అప్పులు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. రోజువారీ ఖర్చులకు కూడా డబ్బులు లేవని చెప్పడం ద్వారా ప్రభుత్వం ఏం సందేశం ఇస్తోంది? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో అక్బరుద్దీన్ కర్ణాటక ప్రభుత్వం చేసిన అప్పులను సభలో తెలిపారు. అయితే ప్రజల్లోకి తప్పుడు సందేశాలు వెళ్లవద్దనే తాను ఇది చెప్పినట్లు వెల్లడించారు.

### ఈ నెల 28 నుంచే రూ.500 కు గ్యాస్

- మొదటి పేజీ తరువాయి

హామీని అమలు చేయాలని భావిస్తోంది. ఇందుకో సం సివిల్ సప్లై శాఖ ఉన్నతాధికారులు విధివిధా నాలను రూపొందిస్తున్నారు. రాష్ట్రంలో గ్యాస్ వినియోగదారులు ఎంతమంది, ఎవరెవరికి ఈ పథకం వర్తింపజేయాలనేది నిర్ణయించనున్నారు. ఈ పథకం అమలు వల్ల రాష్ట్ర ఖజానాపై పడే భారం ఎంతనేది లెక్కలు తీస్తున్నారు. అధికార గణాంకాల ప్రకారం.. తెలంగాణలో 1.20 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. నెల నెలా 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయి. రాష్ట్రంలోని గ్యాస్ వినియోగదారులు అందరికీ సబ్సిడీ ఇస్తే ఖజానాపై ఏటా రూ.3 వేల కోట్ల భారం పడనుందని అంచనా. అయితే, రాష్ట్రంలో మహిళల పేరుతో ఉన్న కనెక్షన్లు సుమారుగా 70 లక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మహిళల పేరుతో ఉన్న కనెక్షన్లకే సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే, గ్యాస్ కనెక్షన్ కు సంబంధించి 'నేమ్ ఛేంజ్' ఆప్షన్ ఉండడంతో మిగతా వినియోగదారులు పేరు మార్చుకునే సౌలభ్యం ఉంది. ఈ క్రమంలోనే గ్యాస్ సబ్సిడీకి సంబంధించి గైడ్ లైన్స్ రూపొందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# శ్వేతపత్రాన్ని ఏపీ రిటైర్డ్ అధికారితో తయారు చేయించారు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ శ్వేతపత్రంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. శ్వేతపత్రం తప్పుల తడకగా ఉందని అన్నారు. చూపించిన లెక్కలన్నీ తప్పులేనని చెప్పారు. ఈ శ్వేతపత్రాన్ని ఏపీకి చెందిన ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారితో తయారు చేయించారని తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను సమయం వచ్చినప్పుడు బయటపెడతానని చెప్పారు.

**హరీశ్ రావు ప్రసంగంలోని హైలైట్స్:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రస్తుత ప్రభుత్వానికి అనుకూలంగా నివేదికను తయారు చేయించారు.

అప్పులను రెవెన్యూతో పోల్చారు. అప్పులను జీఎస్డీపీతో పోల్చలేదు.

కరోనా కారణంగా ఎక్కువ అప్పులు తీసుకోవడానికి కేంద్రం అనుమతించింది.

కేంద్ర ప్రభుత్వ వివక్ష వల్ల భారం పెరిగినప్పటికీ సంక్షేమ కార్యక్రమాలను ఆపలేదు.

లక్ష కోట్లు కేంద్రం నుంచి రానందువల్లే ఇబ్బంది కలిగింది.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలి. లేకపోతే రాష్ట్రానికి చెడ్డ పేరు వస్తుంది. పెట్టుబడులు కూడా ఆగిపోతాయి.

అప్పులు తీసుకున్న రాష్ట్రాల జాబితాలో కింద నుంచి ఐదో స్థానంలో తెలంగాణ ఉంది.

%ఘుతీఅంష్ణ ఘుశీ దీ=ా

## సుందరయ్య విజ్ఞాన భవన కేంద్ర ంలో.జరిన.సమావేశం లో పాల్గొన్న చేగుంట మండల ఆటో నాయకులు



%జ ఖ% న్యూస్ చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ డిసెంబర్..20 :మెదక్ జిల్లా చేగుంట మండల ఆటో యూనియన్ నాయకులు నేడు హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభకు రాష్ట్ర ఆటో యూనియన్ పిలుపుమేరకు, మండలం కేంద్రం నుండి మండలం నాయకులు రహీముద్దీన్ ఆధ్వర్యంలో హైదరాబాదుకు వెళ్ళినారు, అక్కడ రాష్ట్ర నాయకులు మారయ్య ను కలిసి మండల ఆటో కార్మికుల యొక్క సమస్యలను తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల్ నాయకులు రహీముద్దీన్, ఉపాధ్యక్షులు మహేందర్, సిద్ధిరాములు, గొల్ల మల్లేష్, చారి, కరుణాకర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు


## గ్రామీణ ప్రాంత వృత్తులను కాపాడుకోవాలి.... రాష్ట్రపతి



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 20:చేనేత పరిశ్రమతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచి ఉపాధి దొరుకుతుందని పోచంపల్లి పర్యటనలో భాగంగా రాష్ట్రపతి దౌపది మురుము సభావేదికపై మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం మంచి చేనేత వస్త్రాలను అందిస్తుందన్నారు. పోచంపల్లి చేనేత వస్త్రాలను చూస్తే సంతోషం కలిగిందన్నారు.గ్రామీణ ప్రాంత వృత్తులను కాపాడుకోవాలని చేనేత అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు.తమ ప్రాంత ప్రజలను పోచంపల్లికి తీసుకువస్తానన్నారు.

## తెలంగాణ అమెరికా తెలుగు సంఘం.

- కమిటీ సభ్యులు మండల కేంద్రంలో పర్యటన.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 20.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని.
ఎన్నారై పైళ్ల మల్లారెడ్డి సాధన సౌజన్యంతో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం 40 మంది సభ్యులు.

వలిగొండ మండలం పరిధిలోని. పైల్ల మల్లారెడ్డి సాధన చేసిన అభివృద్ధి పనులను తెలంగాణ అమెరికా తెలుగు సంఘం వారు మాట్లాడుతూ. వలిగొండ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు ఇచ్చిన స్థలము. ఎండిఓ ఆఫీసుకు ఇచ్చిన స్థలము భవన నిర్మాణం.

పేద విద్యార్థులు పై చదువుల కోసం మండల కేంద్రంలో వెంకటేశ్వర జూనియర్ కాలేజీకి స్థలము భవన నిర్మాణం చేసినారు. సుంశాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ మరియు ఫంక్షన్ హాలు మినీ ఫంక్షన్ హాల్ ను ఏర్పాటు చేయించారు అని ఆయన సేవలను కొనియాడినారు. ఇంకా మిషన్ భగీరథకు 50 లక్షలు డొనేషన్. చేసినారు. కోవిడి సమయంలో కోటి రూపాయల వరకు ప్రభుత్వానికి డొనేట్ చేసినరు అని.

తెలంగాణ అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు విష్ణు రెడ్డి మరియు వారి బృందం పైళ్ల మల్లారెడ్డి సాధన చేసిన సేవ కార్యక్రమంలో వివరిస్తూ జూనియర్ కాలేజీలో టాటా సేవా డే సందర్భంగా జూనియర్ కాలేజీలో విద్యార్థిని విద్యార్థులతో భవిష్యత్తులో ఎలా ఎదగాలని విషయాలను ఆయన విద్యార్థులకు వివరించినారు. వెంకటేశ్వర జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీకాంత్ పైల్ల మల్లారెడ్డి సాధన చేసే సేవలను కొనియాడినారు.

తదనంతరం విద్యార్థులతో దేశభక్తి కళానృత్యాలు ఏర్పాటు చేసిన తర్వాత సుంకిశాల గ్రామానికి వెళ్లి అక్కడ శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో ప్రత్యేక పూజలు గుడి చైర్మన్ పైళ్ల ఉపేందర్ రెడ్డి బొక్క బుచ్చిరెడ్డి. పైల్ల మల్లారెడ్డి పర్సనల్ పిఏ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. కమిటీ సభ్యులకు భోజనాలు ఏర్పాటు చూయించినారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర జూనియర్ కాలేజీ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సింగరేణి గుర్తింపు ఎన్నికలలో విప్లవ కార్మిక సంఘాల కూటమికి ఓటు వేయండి.

- కార్మిక గొంతులై మీ హక్కుల కోసం యాజమాన్యాన్ని ప్రభుత్వాలను నిలదీస్తాం.
- ఐ ఎఫ్ టి యు జాతీయ అధ్యక్షులు వెంకటేశ్వర రావు .



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,కోడ్ ఆఫ్ డిసిప్లైన్ పేరుతో కార్మిక సంఘాలకు గొంతుని కార్మిక హక్కులని కాలరాసే వ్యవహారాలని ఎండగట్టాలని, సింగరేణి కోసం నిరంతరం పోరాడే విప్లవ కార్మిక సంఘాలైన చక్రంలో సుత్తి గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు, ఈనెల 27వ తేదీ జరుగునున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాడు మణుగూరు లోని పీకే ఓసి 2, ఏరియా వర్క్ షాప్ మరియు సింగరేణి ఏరియా హాస్పిటల్ లో జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ నాసర్ పాషా, మరికంటి సిద్దయ్య లఅధ్యక్షతన జరిగిన ప్రచార పిట్ మీటింగ్ లలో కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ దేశానికే వెలుగునిచ్చే ఈ సింగరేణి చీకటిలోకినట్టేస్తున్న ఈ పాలకవర్గాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు, ఒకనాడు లక్ష అరవై వేల మందితో కళకళలాడిన సింగరేణి నేడు 39వేల మంది కార్మికులతో చిన్న పోయిందని ఆ స్థానంలో కాంటాక్ట్ కి కరణ ప్రైవేటీ కరణను ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం పెంచి పోషిస్తున్నారని ఆదాని అంబానీ లాంటి కాంట్రాక్టర్లకు బొగ్గు రంగాన్ని తాకట్టు పెట్టారని ఆయన మండిపడ్డారు,విదేశాల నుంచి ఆదాని లాంటి వాళ్లకు పర్మిషన్లు ఇచ్చి 30 వేలకు బొగ్గును కొంటూ మూడు వేలకు మన దేశపు బొగ్గును అమ్మే పరిస్థితికి సింగరేణి నెట్టపడిందని దీనికి కారణం ఎవరో పాలకవర్గాలు కార్మికులకు తెలియజేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాలను పాలకులను ప్రశ్నించారు? తమ ప్రభుత్వాలు వస్తే భూగర్భ గనులను ఏర్పాటు చేస్తామని చెప్పినటువంటి ఈ పాలకులు 15 సంవత్సరాల కాలంలో కొత్తగా భూగర్భంలో తీయలేదు నిన్న 65 బావులు 15 ఓసిపిలు ఉండగా నేడు 42 గనులను మూసివేసి ఓసిపిలను 25కి పెంచడంలో అర్థం ఏమిటి, పర్యావరణాన్ని రక్షిస్తున్నామని చెబుతూనే మరోపక్క ఓపెన్ కాస్ట్ పర్మిషన్ ఇవ్వడం ఏంటని వారు అన్నారు, సింగరేణి లాభాలతో పక్క రాష్ట్రాలలో ఏర్పాటుచేసిన నైనీ కంపెనీలో ఇద్దరు పర్మినెంట్ కార్మికులు ఉండడం దేనికి సూచన అని వారన్నారు. సోలార్ జైపూర్ లాంటివి విద్యుత్ ప్లాంట్ల లో ఒక్క కార్మికుడు కూడా లేకుండా యంత్రాలతో పని చేపిస్తున్న సింగరేణి మేనేజ్ మెంట్ స్వభావాన్ని అర్థం చేసుకోవాలని వారన్నారు.వందల కోట్ల లాభంలో ఉన్న సింగరేణి ఎందుకు నేడు కార్మిక వర్గాన్ని ఎందుకు ఆదుకోలేకపోతుందో పర్మినెంట్ ఉద్యోగాలను ఇవ్వలేకపోతుందో కార్మికులకు కనీస సౌకర్యాలు నెలకొల్ప లేక పోతుందో చెప్పాలని వారన్నారు. విద్య వైద్యం కు లక్షలాది రూపాయలు కేటాయిస్తున్నామని చెప్తున్నా ఈ సింగరేణి మేనేజ్మెంట్ ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తూ సింగరేణి స్కూల్స్ ని మూసివేసే దిశలో ప్రోత్సహిస్తుందని వారన్నారు. సర్ఫేస్ మైనర్ లను తీసుకువచ్చి కార్మికులను తగ్గించుకుంటూ వారసత్వ ఉద్యోగాలని తగ్గించుకుంటూ వస్తుందని వారన్నారు. సింగరేణి సంస్థ నిలబడాలంటే వారసత్వ ఉద్యోగాలు రావాలంటే మన హక్కులు కాలరాయకొండ ఉండాలంటే ప్రశ్నించే గొంతుకలు బతకాలంటే విప్లవ కార్మిక సంఘాలు ఉండాలని వారు కార్మికులకు తెలియజేశారు. ఇప్పటికి గెలిచిన సంఘాలు ట్రాన్స్ఫర్ క్వార్టర్స్ అలాట్మెంట్ లైట్ జాబు మెడికల్ అండ్ ఫిట్ సూటబుల్ జాబు లాంటి కార్మికుల వ్యక్తిగత పనులకు లక్షల రూపాయల రేటు పెట్టి దండుకోవడమే గెలిచిన సంఘాల పని అనే రీతిలో పైరవీలు చేస్తూ అసలు ఎన్నికలనే జరగనివ్వకుండా చేసినటువంటి పరిస్థితిని మనం చూశాం. అందుకే కార్మికులారా బొగ్గు గనుల అమ్మకం ప్రవేటికన్నా ప్రైవేటీకరణతో సంస్థను సజీవ సమాధి చేయడమే లక్ష్యంగా చేసుకున్న ప్రభుత్వాలకు అనుకూలంగా ఉండే సంఘాలను గెలిపిస్తే ఎంత ప్రమాదం కరోమో ఆలోచన చేయాలని కోరుతున్నాం. తొత్తు సంఘాలను తిరస్కరించండి విప్లవ సంఘాలను గెలిపించండి అని వారు అన్నారు. సింగరేణి పరిరక్షణ కోసంబొగ్గు బావుల ప్రైవేటి కరుణ, కార్పొరేటి కరుణ కు వ్యతిరేకంగా,ఉద్యోగ భద్రత,వారసత్వ ఉద్యోగాల నియామకం కొరకు,కార్మికుల ఆదాయపన్ను రద్దుకై,ఓపెన్ కాస్ట్ ల రద్దుకై,నూతన అండర్ గ్రౌండ్ మైన్స్ ఏర్పాటుకై, పని భారం తగ్గింపు,రక్షణ చర్యలు అమలుకై,సింగరేణిలో వస్తున్న నిరంకుశ కోడ్ ఆఫ్ డిసిప్లేన్ కొరకు,కార్మిక సంఘాల హక్కుల కొరకు,అవినీతి పైరవీలకు వ్యతిరేకంగా,ప్రశ్నించే గొంతుకులను కాపాడుకోవాలని అందులో భాగంగానే ఐ ఎఫ్ టి యు-ఏ ఐ ఎఫ్ టి యు-ఐ ఎఫ్ టి యు పోటీ చేస్తున్న చక్రంలో సుత్తి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి సింగరేణి రక్షించుకుందామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య, జి ఎల్ బి కేస్ రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా, సిద్దయ్య,టి జి ఎల్ బి కేస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరావు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి అనురాధ,ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎండి రాశుద్దిన్,ఏరియా నాయకులు మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడ ప్రజా సమస్యలు ఉన్న వాటిపైనే ద్రుష్టి పెట్టి పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు చేదాం

- స్థానిక సంస్థల ఎన్నికల పై ద్రుష్టి పెడదాం
- పాలమూరు ట్రస్ట్ అధినేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి





సి కే న్యూస్ :వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల పై ద్రుష్టి కేంద్రికరించేదుకు నాయకులు, నేతలు కృషి చేయాలని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు.బుధవారం రోజు కేశంపేట్ మండల పరిధి లోని సంగెం, ఎక్లాస్ కాన్ పేట్, భైర్కాన్ పల్లి, మంగళిగూడ, ఆల్వాల్, కొత్తపేట్, కోనాయ్ పల్లి, కొత్తపేట్, బోధనం పల్లి, లేమామిడి, నిర్ధవెల్లి, తొమ్మిది రేకుల, లింగందన, కాకునూర్ గ్రామాల్లో పర్యటించి నాయకులు కార్యకర్తల తో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతా గ్రామీణ ప్రాంతాల్లో పట్టు సాధించాలంటే స్థానిక సంస్థల ఎన్నికల పై ద్రుష్టి కేంద్రికరించాలని సూచించారు.అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములు సమానంగా బావిస్తూ ముందుకు వెళ్లాలని అప్పుడే విజయం సాధించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు.ఎక్కడ ప్రజా సమస్యలు ఉన్న వాటిపై ద్రుష్టి పెట్టి పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈయొక్క కార్యక్రమం లో పసుల నర్సింహా యాదవ్, కుమార్ గుప్త, కుమ్మరి మహేష్, శ్రీనివాస్, యాదయ్య, చేగురు శ్రీను, అంజయ్య, రమేష్, నరేందర్, స్వామీ, జగదీశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మల్లేష్, వేణు గోపాల్ రెడ్డి, శివ, పారేష్ యాదవ్, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కాచారం కురుమ సంఘం అధ్యక్షునిగా బెజాడి సిద్దులు...



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 20:యాదగిరిగుట్ట మండలం కాచారమ్ గ్రామ కురుమ సంఘం అధ్యక్షునిగా బెజాడి సిద్దులు ఎన్నికయ్యారు. బుధవారం నాడు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షునిగా వగ్గు బిక్షపతి,ప్రధాన కార్యదర్శిగా బుగ్గ కుమార్,సహాయ కార్యదర్శి గా భర్మ చంద్రయ్య,కోశాధికారిగా బాల్ద చంద్రమౌళి,కార్యవర్గ సభ్యులుగా విజయ,అయిలమ్మ,శ్రీశైలం,రాములు,గౌరవ సలహాదారులుగా సత్తయ్య,శ్రీశైలం,వెంకటేష్,ఆంజనేయులు,చంద్రమౌళిలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సిద్దులు మాట్లాడుతూ కురుమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షునితో పాటు,మిగతా సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ బాల్ద సిద్దులు, బర్మ వెంకటేష్ లున్నారు.


## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలోఎమ్మెల్యే పాయం కి ఘనంగా సన్మానం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,మణుగూరు మండల వేణు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు.. అందరివాడు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లుని ఘనంగా సన్మానం చేయడమైనది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో మున్నూరు కాపు సంఘం ఏకపక్షంగా మద్దతు ఇవ్వడం ఇచ్చిన మాట ప్రకారం ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన మున్నూరు కాపు సంఘానికి అన్నివేళలా అండగా ఉంటానని అలాగే మున్నూరు కాపుల చిరకాల ఆకాంక్ష కల్యాణ మండపాన్ని పూర్తిచేసి అప్పగించే బాధ్యత నాది అని, స్థానిక కంపెనీలలో ఉద్యోగాలలో మున్నూరు కాపు యువతకు అధిక ప్రాధాన్యతను ఇస్తానని, స్థానిక సంస్థ ల ఎన్నికల్లో జనాభా నిష్పత్తి ప్రకారం వారికి సరైన గుర్తింపును ఇవ్వడం జరుగుతుందని అన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మేనిఫెస్టోలో మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని చెప్పిన విధంగా కచ్చితంగా ఏర్పాటు చేస్తుందని పూర్తి భరోసాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్షుడు కార్యదర్శులు కృష్ణ మోహన్, గాండ్ల సురేష్ , పినపాక నియోజకవర్గం కోఆర్డినేటర్ వలసాల వెంకట రామారావు, గోపిశెట్టి శివయ్య,డాక్టర్ గాజుల కోటేశ్వరరావు, ఆవుల కనకయ్య, మద్రి సారంగపాణి, గాండ్ల మల్లయ్య, బత్తుల శ్రీనివాస్, పులి శెట్టి బాబు, వనం సత్యనారాయణ, పొట్ల ముత్తయ్య, బేతంచెర్ల వెంకటేశ్వర్లు, గాజుల రమేష్, గాజుల పూర్ణచంద్రరావు , మేడ నాగేశ్వరరావు, అశ్వాపురం మండలం నాయకులు ఉసా. అనిల్, కమటం సురేష్, కమటం నరేష్, సుంకరి సురేందర్, ప ర్వాతనేని నరేష్, బూరంపాడు మండల నాయకులు వారాల వేణు, బెల్లంకొండ రామారావు, పినపాక మండల నాయకులు బొడ్డు ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు..

## లోక్య తాండ లో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 20:(సి కే న్యూస్ )కొత్తూరు మండలం మల్లాపూర్ గ్రామ పంచాయతీ లోక్య తాండ లో పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్ ను ఈరోజు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈయొక్క కార్యక్రమం లో సర్పంచ్ శభావత్ రవి, శంకర్, అత్తాపూర్ మహేందర్ రెడ్డి రవి, గణేష్, చందర్, దేశియ నాయక్, మోహన్, జగన్, శ్రీకాంత్, రవి, కిషన్, లక్ష్మణ్ నాయక్, బలరాం, సురేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కళను వారసత్వంగా మరొకరికి అందించడం అభినందనీయం.....






● భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి సంపత్ డిసెంబర్ 20 :చేనేత రంగంలో జరుగుతున్న కృషి గొప్పదని,చేనేత కళను వారసత్వంగా మరొకరికి అందించడం అభినందనీయమని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.శీతకాలం విడిదిలో భాగంగా బుధవారం నాడు భూదాన్ పోచంపల్లి సందర్శనకు వచ్చిన భారత రాష్ట్రపతికి హెలిపాడ్ వద్ద రాష్ట్ర వ్యవసాయ,మార్కెట్టింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖల మంత్రి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , కేంద్ర జవులి శాఖ కార్యదర్శి రచన షా, రాష్ట్ర చేనేత శాఖ కార్యదర్శి అలుగు వర్షిణ, జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే ఘన స్వాగతం పలికారు.తొలుత రాష్ట్రపతి పోచంపల్లి లోని శ్రీ రంజన్ సిల్క్ ఇండస్ట్రీ ప్రొడక్షన్ కంట్రోల్ యూనిట్స్ సందర్శించి పనితీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం తెలంగాణ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన పేవిలియన్ థీమ్ సందర్శించి నూలు నుండి వస్త్ర ఉత్పత్తి పరిణామక్రమాన్ని తెలియజేసే చేనేత స్టాళ్లను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆచార్య వినోబా భావే చిత్రపటానికి రాష్ట్రపతి పూలమాల వేసి అక్కడ ఏర్పాటు చేసిన వినోబా భావే ఫోటో ఎగ్జిబిషను తిలకించారు. మహిళలు చరఖాలతో నూలు వడకడాన్ని రాష్ట్రపతి పరిశీలించారు.అనంతరం సభా వేదికలో పాల్గొన్నారు. చేనేత రంగంలో కృషి చేస్తున్న అవార్డు గ్రహీతలు భోగ సరస్వతి, లోక శ్యామ్ కుమార్, కూరపాటి వెంకటేశం చేనేత రంగం పట్ల తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ప్రసంగిస్తూ...

ఈరోజు మిమ్మలనందరిని ఇలా కలవడం, మీమధ్యలోకి ఇలా రావడం చాలా సంతోషంగా ఉందని, చేనేత రంగం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రోత్సాహకారంగా ఉందని, 35 లక్షల మంది ప్రతిరోజూ తమ జీవనోపాధిని పొందుతున్నారని అన్నారు. తెలంగాణలో నేసిన వస్త్రాలు ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచాయని, పోచంపల్లి, వరంగల్, గద్వాల, నారాయణపేట, సిద్దిపేట వస్త్రాలకు ఒక ప్రత్యేకత ఉన్నదని, వీటికి జి. ఐ. టాగ్ రావడం జరిగిందని అన్నారు. చేనేత రంగాన్ని భవిష్యత్ తరాలకు తీసుకు వెళుతున్న మీరు నేసే చీరలను చూసి ఆనందం కలిగిందని, ఇది భారతీయ సంస్కృతిలో ఒక భాగమని అన్నారు. %ఖచీఔ% ప్రపంచ పర్యాటక రంగంలో 2021 సంవత్సరంలో పోచంపల్లి ప్రాంతాన్ని పర్యాటక గ్రామంగా ప్రకటించడం పట్ల మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానని,సంస్కృతి పరంపర పరిరక్షణను, సాంప్రదాయాలను ముందుకు తీసుకెళుతున్నారని, శాస్త్ర సాంకేతిక రంగంలో మీ కృషి ప్రశంసనీయమని, గురు శిష్య పరంపరను కొనసాగిస్తున్నారని,చేనేత రంగంలో కొత్త ఒరవడికి కృషి చేస్తున్న మీ అందరికీ అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. చేనేత రంగంలో ప్రభుత్వం చేస్తున్న కృషికి అండగా ఉండాలని అన్నారు..చేనేత రంగంలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నా ప్రాంతం నుండి కొంత మందిని ఇక్కడికి తీసుకువచ్చి చేనేత రంగం పని తీరును పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే అని సౌకర్యాలు వాడుకొని మీరు ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఫ్యాషన్ డిజైన్ రంగంలో పోచంపల్లి చేనేత కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయని, చేనేత కళను భావితరాలకు అందించడం కోసం మీరు చేస్తున్న ప్రయత్నం హర్షణీయని, పోచంపల్లి చేనేత కార్మికులు ఇచ్చిన సలహాలను పరిగణనలోకి తీసుకుంటాను. పోచంపల్లి అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.



## పాము కాటుకు పేద రైతు మృతి



సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.పొలంలో పనిచేస్తున్న పేద రైతునొకరిని రక్తపింజర పాము కాటువేయడం తో వారం రోజుల పాటు ఖమ్మంలో వైద్యచికిత్స అందిస్తున్నప్పటి కి పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచిన ఘటన బుధవారం జరిగింది.

వివరాల్లోకొస్తే సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన పఠాన్ నాగుల్మీరా (45) అనే చిన్నరైతు తనకున్న అర ఎకరం భూమిలో చెరుకును సాగు చేశాడు. ఈ క్రమంలో ఈనెల 13న చెరుకు తోటలో ఉన్న చెత్తను తగలబెట్టే క్రమంలో రక్తపింజర కాటేసింది. వెంటనే అతడ్ని గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకుకొచ్చారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం సత్తుపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్లారు, పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో డాక్టర్ల సూచన మేరకు ఖమ్మం తరలించారు. ఖమ్మంలో చికిత్స పొందుతూ నాగుల్మీరా బుధవారం మృతిచెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంటి పెద్దదిక్కు అకాల మరణానికి గురికావడంతో ఆ కుటుంబ జీవన పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారింది. పేదరైతు కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అక్రమ కేసులు పెడితే సహించేది లేదు

● సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.




సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని దీన్ని వెంటనే ఆపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు సత్తుపల్లి మండలం చెరుకుపల్లి తుమ్మల నగర్ గ్రామాల్లో గత 40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములు ఫారెస్ట్ అధికారుల ఆక్రమించి గిరిజన పట్ల అసభ్యంగా అన్యాయంగా ప్రవర్తిస్తూ వారిపై దాడులు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు దాడులను సహించేది లేదని ఫారెస్ట్ అధికారులు తమ పద్ధతి మార్చుకొని గిరిజన పట్ల న్యాయబద్ధంగా వ్యవహరించాలని ఎట్టి పరిస్థితుల్లో పోడు భూములు వదిలేయలేదని గురువారం దక దాడులు ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు .

40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములను ఎట్లా ఆక్రమిస్తారంట ఆయన ప్రశ్నించారు కేసులు పెట్టి గిరిజన గిరిజనులను భయభ్రాంతులను చూస్తున్నారని వారి కుట్రలు చేసిన భూమి తొక్కేవరకు పోరాటం ఆగదని అన్నారు .

ఈ కార్యక్రమంలో తాటి వీరభద్రం తాటి కుమారి రాజు రాజమ్మ తాటి చిన్న వీరభద్రం తాటి కుమారి తాటి రాజులు గడ్డం లక్ష్మి గడ్డం తిరుపతమ్మ నరేష్ తాటి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి రెడ్డి గారి 12వ వర్ధంతి సందర్భంగా పిజి, డిగ్రీ కళాశాల విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేస్తున్న యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పడిగెల ప్రదీప్



సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్ 20 యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి గారి 12వ వర్ధంతి సందర్భంగా పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులకు నోట్స్ బుక్ పంపిణీ చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్లు రవాణా శాఖమాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి కుమారుడు శ్రీ కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి గారు గత 12 సంవత్సరాల క్రితం ఔటర్ రింగ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది చేతికి వచ్చిన కుమారుడు చనిపోవడంతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ఎంతో మనోవేదన గురై కుమారుడు తిరిగి రాలేదని రాష్ట్రంలో ఎంతోమంది పేద విద్యార్థులు వాళ్ల కుటుంబ ఆర్థిక స్థితిగతులు సరిగా లేక మధ్యలోనే విద్యాభ్యాసం మానేస్తున్నారు డాక్టర్లు ఇంజనీర్లు పైలెట్లు అనేక వృత్తి రీత్య కోర్సులలో కూడా నైపుణ్యం కలిగి ఉండి ప్రభుత్వ అర్హత పరీక్షలలో ఉత్తీర్ణులు అయినప్పటికీ కూడా కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేక ఎంతో మంది విద్యార్థులు ఉండడంతో మరియు తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలకు కూడా శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎంతోమంది పేద విద్యార్థులకు చదువుకోడానికి అండగా ఉంటూ డాక్టర్లు ఇంజనీర్లు పైలెట్లు పీజీ డిగ్రీ విద్యాభ్యాసం కోసం ప్రతి సంవత్సరం వాళ్లకు సంబంధించిన ఫీజులు కడుతూ ఎంతోమంది విద్యార్థులను చదివించిన ఘనత కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి దక్కుతుందని అన్నారు అలాగే ఇంజనీరింగ్ డిగ్రీలు పీజీలు ఐటిఐ పూర్తి చేసుకున్న విద్యార్థులు కూడా అనేక ప్రైవేట్ కంపెనీల ద్వారా జాబ్ మేళా నిర్వహిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి దక్కుతుందని అన్నారు వృత్తిరీత్యా నైపుణ్యం కలిగి ఉన్న విద్యార్థులకు తోడుగా ఉంటూ ఆర్థికంగా వాళ్లకు సహాయం చేయడం జరుగుతుంది శ్రీ కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి భౌతికంగా మన మధ్య భౌతికంగా లేకపోయినా శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ప్రతి ఫౌండేషన్ ద్వారా రాష్ట్రంలో ఎంతోమందికి విద్యార్థులకు అండగా ఉండడం అభినందనీయమని అని అన్నారు ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బర్రె నరేందర్ గోపేరాజు దాసరి మధు ఉపేందర్ మాధవరెడ్డి సిద్దిరాజు ఈశ్వర్ బాబు నర్సింగ్ రావు రాము కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సింగరేణి ఆధ్వర్యంలో మహిళలకు దీపాలంకరణ పోటీలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో పి.వి కాలనీ, కమ్యూనిటీ హాలు నందు సింగరేణి కుటుంబాల మహిళలకు మరియు స్థానిక మహిళలకు, యువతులకు మంగళవారం రాత్రి దీపాలంకరణ పోటీలు నిర్వహించారు. ఈ దీపాలంకరణ పోటీలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎస్ఓ టు జిఎం వీసం కృష్ణయ్య దీపాలంకరణ పోటీలను ప్రారంభించారు.

అనంతరం ఎస్ఓటు జిఎం వీసం కృష్ణయ్య మాట్లాడుతూ... మహిళా శక్తి ఎంతో గొప్పది. మహిళలు వంటింటికే పరిమితం అన్న నానుడిని తుడిచేసి, నేటి మహిళలు మగవారితో సమానంగా బస్సులు, రైళ్లు, విమానాలు నడపడమే గాక అంతరిక్షంలోను విజయపతాకం ఎగరవేయడం స్త్రీ జాతికి ఎంతో గర్వకారణం. మహిళలు ఒకవైపు తమ హక్కులకై పోరాడుతూనే మరోవైపు అన్నీ రంగాల్లో రాణించాలి. మహిళలను ఆయా రంగాల్లో ప్రోత్సహించడం సామాజిక భాధ్యతలో ఓ భాగం కాబట్టి సింగరేణి యాజమాన్యం మహిళలు స్వావలంబన సాదించడానికి ఉచిత శిక్షణాలు ఇవ్వడంతో పాటు, మహిళల ప్రతిభా వెలికితీయడానికి మహిళా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ దీపాలంకరణ పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు యెల్లందు లేడీస్ క్లబ్ సెక్రటరీ కవిత, యెల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు రామ, భాస్కరి, కవితా, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సేవ సెక్రెటరీ షకీరా , స్పోర్ట్స్ సూపర్వైసర్ జాన్ వెస్లీ, తదితరులు పాల్గొన్నారు.

# బలరాముడిగా భద్రాద్రి రాముడు...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవాల్లో భాగంగా 7వ రోజైన బుధవారం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారు బలరామావతారం లో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వామనావతారాన్ని అలంకరించారు. అనంతరం వేద పండితులు మంత్రోచ్చారణ, భాజాభజంత్రీలతో స్వామి వారిని మిథిలా స్టేడియం లోని ముక్కోటి అధ్యయనోత్సవ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అక్కడ భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారిని తిరువీధి సేవకు తీసుకెళ్లారు. ఇదిలా ఉండగా బలరామావతారం విశిష్టతను ఆలయ స్థానాచార్యులు వివరించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.... శ్రీశ్రీహరికి శయనమైన ఆదిశేషుని అంశతో జన్మించి, 'కృషితో నాస్తి దుర్భిక్షం" అన్న నానుడికి ప్రతీకగా నాగలిని ఆయుధంగా ధరించి శ్రీకృష్ణునికి అన్నగా నిలిచి, ఆయనకు ధర్మ స్థాపనలో సహకరించిన అవతారం శ్రీ బలరామావతారం. ఈ అవతారాన్ని దర్శించిన వారికి సకల శుభాలు కలుగుతాయని స్థానాచార్యులు వివరించారు. ఇదిలా ఉండగా హంసాలంకృత వాహనంపై డిసెంబర్ 22న నిర్వహించే తెప్పోత్సవానికి గోదావరి తీరాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఇందు కోసం దేవస్థానం, రెవెన్యూ, పోలీస్, నీటిపారుదల శాఖ, పంచాయతీ, తదితర శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యంగా పోలీసు శాఖ బందోబస్తు పై ప్రత్యేక దృష్టి సారించినట్లు భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఇదిలా ఉండగా ముక్కోటిని పురస్కరించుకొని దేవస్థానం ఆధ్వర్యంలో రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేసినట్లుగా దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి తెలియజేశారు. ఈ ఏడాది ముక్కోటి ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు వస్తారనే అంచనాలున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేశారు.

## చందాయి పేట పాఠశాల ను సందర్శించిన ఉన్నతి పర్యవేక్షణ కమిటీ





సీకే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ డిసెంబర్ 20:చేగుంట మండల్ చందాయిపేట.గ్రామంలో లీలావతి ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఉన్నతి పరవేక్షణ కమిటీ చెందాయిపేట ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పర్యవేక్షణ సభ్యులు టీచింగ్ డైరీ, బోధన ప్రణాళికలు, పాఠ్య ప్రణాళిక,ఆన్లైన్ మార్కుల ఎంట్రీ వాటిని పరిశీలించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ కమిటీ సభ్యులు చల్లా లక్ష్మణ్, మనోహర్ రావు, ధనుంజయ్,మధు సుదన్, మహేందర్ రెడ్డి,వేణు గోపాల్,మంజుల తదితరులు పాల్గొన్నారు

## మహారాజ్ పేటలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



శంకర్‌పల్లి: డిసెంబర్ 20 సీ కే న్యూస్ : శంకర్‌పల్లి మండల పరిధిలోని మహారాజ్ పేట గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ 5వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. జిల్లా విద్యాధికారిగా సాయి వినోద్,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా దివ్య, విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టినవారు ఒకరోజు ఉపాధ్యాయులు అయ్యి తమ తమ సాధక బాధలు చెప్పుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, కృష్ణ, రియాజ్, జ్యోతి, అంగన్ వాడి ఉపాధ్యాయులు సులోచన పాల్గొన్నారు.

## అమ్మ జన్మనిస్తే రక్తదానం పునర్జన్మణిస్తుంది.

- ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ.







**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,**
భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాల లోని బ్లడ్ బ్యాంక్ నందు ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సూచన మేరకు హాస్పిటల్ లోని బ్లడ్ బ్యాంక్ నందు డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల వారి విద్యార్థులు, 212 బెటాలియన్ సిఆర్పిఎఫ్ ఎటపాక మరియు మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.
ఈ రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి హాస్పిటల్ సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాలకు కేంద్ర బిందువైన భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు ఎక్కువ మంది గర్భిణీ మహిళలు తల సేమియా సికిల్ సెల్ అనీమియా, వివిధ రక్తహీనతతో బాధపడుతున్న వారు వైద్యశాల కు చికిత్స కోసం వస్తూ ఉంటారు. కాబట్టి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు రక్తం అవసరం అనేది ఎక్కువగా ఉంటుందని, రక్త కొరతను నివారించడం కోసం ఈ రోజు ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. అడగగానే స్పందించి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన పౌల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వరలక్ష్మి , సెక్రటరీ జకరయ్య కరస్పాండెంట్ రాజశేఖర్, సిఆర్పిఎఫ్ కమాండెంట్ దీపక్ కుమార్, వాత్సవ్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో 25 మంది విద్యార్థులు రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. ఒక రక్తదానం వలనే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చని అన్నారు. అనంతరం రక్తదాతలకు ప్రశంస పత్రాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణా, ఆర్ ఎం ఓ వై రాజశేఖర్ రెడ్డి , ల్యాబ్ టెక్నీషియన్లు చందు, శ్రీను , హాస్పిటల్ సిబ్బంది, కలశాల పి ఈ టి శేఖర్ మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల.మురళి తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడపత్రికను ఆవిష్కరించిన ఈఓ రమాదేవి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,**
2024 జనవరి 5,6,7 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాజమండ్రిలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడపత్రిక ను భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఈఓ రమాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగు మహాసభల నిర్వాహకులకు ఈఓ రమాదేవి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంతర్జాతీయ తెలుగు మహాసభల సంచాలకులు, గజల్ కవి రాజేష్ మాట్లాడుతూ తెలుగు భాషా వైభవాన్ని, తెలుగు జాతి సంస్కృతీ సంప్రదాయాన్ని ప్రపంచానికి చాటే విధంగా మూడు రోజుల పాటు జరిగే మహాసభలను ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని, ఈ సభలలో ప్రముఖ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్ నిర్వహణలో వివిధ సాహితీ ప్రక్రియలపై సదస్సులు, కవిసమ్మేళనం, కథా పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు, కళారూపాలు వంటి అనేక కార్యక్రమాలు వుంటాయని, సుమారు 70 దేశాల నుండి ప్రతినిధులు, లక్షల మంది సాహితీ ప్రియులు పాల్గొంటారని, నాలుగు రాష్ట్రాల గవర్నర్లను, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులను, మంత్రులను, పీఠాధి పతులను , సాహి తీవేత్తలను ఆహ్వానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ వి.రవీంద్ర , వేదపండితులు కృష్ణమాచార్యులు , ప్రముఖ కవయిత్రులు కె.కనకదుర్గ , ఎం.పద్మావతి, గాయని వాణి తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.



**సికే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**సత్తుపల్లి మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన బొగ్గు శ్రీనివాస రెడ్డి , ఒగ్గు లక్ష్మీ సోభ కుమార్తె నిహారిక వివాహ వేడుకకు సండ్ర వెంకటవీరయ్య హాజరై నిహారికను ఆశీర్వదించినారు. ఈ వివాహ వేదికలో శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, సర్పంచ్ దేశిరెడ్డి రంగారెడ్డి, మండల ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు తుంబురు కృష్ణరెడ్డి, జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాస రావు, రామిరెడ్డి, బాలాజీ రెడ్డి, పాకలపాటి శ్రీనివాస రావు, యాలమంచి ఉమ మహేశ్వరరావు, దామెర్ల రామారావు తదితులున్నారు.

# మూడు బాగ్స్ లో 26.5 కేజీల గంజాయి స్వాధీనం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,**ఖమ్మం జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి జనార్ధన్ రెడ్డి మరియు అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ (ఎన్ఫోర్స్మెంట్ ) జి గణేష్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎన్ఫోర్స్మెంట్ ) కె.తిరుపతి సూచనలతో ఎన్ఫోర్స్మెంట్ సీఐ సర్వేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో అనుమానస్పదంగా ఉన్న మూడు బాగ్స్ లో 26.5 కేజీల ఎండు గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి బాగ్స్ కి సంబందించిన వ్యక్తులపై ఆరా తీస్తున్నట్లు తెలిపి మరియు స్వాధీనం చేసుకున్న ఎండు గంజాయి విలువ బహిరంగ మార్కెట్ లో రూపాయలు 6,62,500 ఉంటుందని సీఐ సర్వేశ్వర్



తెలిపారు. ఇట్టి దాడులలో కానిస్టేబుల్స్ కే. సుధీర్, పి. హరీష్,టి. వెంకట్ ,విజయ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సిఐటియు జెండాను ఎగిరెద్దాం

- కార్మికుల హక్కుల ను రక్షించుకుందాం.
- ఓకే...ఒక్కసారి అవకాశం ఇవ్వండి.
- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, సి ఐ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పిలుపు
- యాజమాన్యానికి తలొగ్గే వారికి బుద్ధి చెప్పండి.
- ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటెయ్యండి .



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**
బుధవారం సత్తుపల్లి సింగరేణి బొగ్గు బావుల వద్ద, ఏరియాలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పిట్ మీటింగ్ ల, గాగేట్ మీటింగులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్ లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు , మరియు విజయగిరి శ్రీనివాస్ బ్రాంచ్ కార్యదర్శి మాట్లాడుతూ
సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా సి ఐ టి యు యూనియన్ నీ గెలిపించాలని, సింగరేణి ప్రైవేటు పరం చేస్తున్న యూనియన్లను ఓడించేందుకు ప్రతి కార్మికుడు సిద్ధంగా ఉండాలని కోరారు . ఒక్కసారి సీఐటీయూ నీ గెలిపిస్తే , కార్మికుల సత్తా చాటుతాం అని అన్నారు. పరీక్ష పై ఇన్కమ్ టాక్స్ ను రద్దు చేయాలని జరుగుతున్న అవినీతి కుంభకోణాలకు అడ్డుకట్ట వేయాలంటే సిఐటియుని గెలిపించాలన్నారు.
యాజమాన్యం కు తలొగ్గి, కార్మికుల జీవితాలను తాకట్టు పెట్టే సంఘాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.
సింగరేణి కార్మికుల హక్కుల కోసం, సొంత ఇంటి కల కోసం, సింగరేణిలో జరుగుతున్న అవినీతి కార్యకలపాలని అరికట్టేందుకోసం కృషి చేస్తున్న సిఐటియు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ని గెలిపించాలని కార్మికులను కోరారు . ఇప్పటివరకు అధికారంలో ఉన్న యూనియన్లు కార్మికుల హక్కులు కాలరాసే విధంగా సింగరేణి సంస్థను బొగ్గు బ్లాక్లుగా వేరుచేసి ప్రైవేటుపరం చేసే పద్ధతికి శ్రీకారం చుట్టాయని అన్నారు. కార్మికులు కష్టపడి తమ రక్తాన్ని చమట చుక్కగా చేసి శ్రమటోడ్చి పనిచేస్తున్న కార్మికులకు అండగా నిరంతరం సిఐటియు నిలబడిందన్నారు. ప్రైవేటీకరణను కార్మికుల హక్కుల కాపాడేందుకు సిఐటియు కృషి చేసిందని గుర్తు చేశారు. వేతన ఒప్పందాల విషయంలో కార్మికులకు న్యాయం చేసే విధంగా జేబీసీసీఐ సమావేశాల్లో గట్టిగా కొట్లాడి హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు .
కాబట్టి సీఐటీయూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ని గెలిపించాలని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠ్రావు సింగరేణి కాలనీ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, నాయకులు , కర్ల వీరాస్వామి, శ్రీరామ్ మూర్తి , వెంకన్న, ఫిట్ కార్యదర్శి రమణ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరావు , సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ప్రకాష్ ,మంగరాజు నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరునియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం మోదుబాయి గూడెం గ్రామంలో అక్కినపల్లి భద్రయ్య గారు 19. 12 2023 అంటే నిన్న పరమపదించినారు వారి కుటుంబానికి మన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు గారి బీర్ల ఫౌండేషన్ నుండి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం స్థానిక ఎంపీటీసీ మర్యాల వెంకటేశ్వర్లు గుప్తా గారు చేతుల మీదుగా 5000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అందించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుష్పాక ఉప్పలయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టేపు బందయ్యా వట్టెపు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కోల రాములు బబ్బురి రమేష్ నాతి కృష్ణ వంగాల బందయ్య వంగాల అంజయ్య చింతల బందయ్య కవిడే ఐలయ్య చెన్నూరి రమేష్ బత్తిని చంద్రయ్య గ్రామస్తులు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## లక్ష్యా టాలెంట్ స్కూల్లో సెమీ క్రిస్టమస్ సంబరాలు




**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**వి యం బంజర్ లక్ష్య టాలెంట్ స్కూల్లో సెమీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లక్ష్య టాలెంట్ స్కూల్ ఆవరణమంతా క్లాస్ రూమ్ లు అందంగా అలంకరించి క్రిస్టమస్ పండుగ ముందుగానే వచ్చిన వాతావరణంతో నిండిపోయింది. స్టార్స్ ను చేతిలో పట్టుకొని క్రిస్టమస్ పాటలను విద్యార్థినీ,విద్యార్థులు ఆలపిస్తూ క్రిస్మస్ తాత వేషధారణలతో నూతన వస్త్రాలు ధరించి సెమీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరిపారు. లక్ష్య స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయలతో పాటు మత సామరస్యానికి ప్రతీకగా అన్ని మతాలకు ప్రాధన్యత ఇస్తూ పాటశాలలో విద్యార్థులకు పండుగల విశిష్టత తెలియపరచే విధంగా ఉపాధ్యాయులతో పండుగల పట్ల అవగాహనతో పాటు సాంప్రదాయ పద్ధతులు దుస్తులు ధరించే విధానం తెలుపుతూ... మినీ క్రిస్మస్ ను ఘనంగా జరుపుకున్నారు. లక్ష్య స్కూల్ ప్రిన్సిపల్ ఈశ్వర్ క్రిస్మస్ పండుగ పండుగ ప్రపంచ దేశాలు జరుపుకొనే అతి పెద్ద పండుగ అని క్రిస్టియన్ సోదరులు సంబరంగా చర్చ్ లను విద్యుత్ దీపాలతో అలంకరించి ఘనంగా జరుపుకొంటారనీ విద్యార్థులకు తెపారు. లక్ష్య స్కూల్ విద్యార్థులు క్రిస్మస్ కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.స్కూల్ ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ కు స్కూల్ విద్యార్థులు అధ్యాపక బృందానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## భూ వివాదంలో తమ్ముడు పై అన్న దాడి తమ్ముడు మృతి

**సీ కే న్యూస్ చేగుంట రిపొటర్ కొండి శ్రీనివాస్ డిసెంబర్ 20 :**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. గ్రామ ఉపసర్పంచ్ ఆంజనేయులు పై అతని అన్న సత్యనారాయణ వ్యవసాయ పొలం వద్ద గడ్డపారతో హత్య చేశారూ . ఉదయం నారుమడికి నీరు పెట్టడానికి వెళ్లిన ఆంజనేయులు ను అక్కడే కాపు కాసిన సత్యనారాయణ తో వాగ్వాదం చోటుచేసుకుంది ఈ వివాదంలో ఒక్కసారిగా రెచ్చిపోయిన సత్యనారాయణ అక్కడే ఉన్న గడ్డపారతో ఆంజనేయులుపై దాడి చేశరూ అప్పుడు . కింద పడిపోయిన ఆంజనేయులు తలపై గడ్డ పారతో బాధడంతో ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందారు, వాళ్ళ మధ్య భూ వివాదం నేలకొంది, ఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు, రామాయంపేట సిఐ లక్ష్మీ బాబు తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు, మృతదేహాన్ని తరలించకుండా బంధువులు అడ్డుకున్నారు తమకు న్యాయం చేయాలని భార్య లక్ష్మి విజ్ఞప్తి చేశారు, క్లూస్ టీమ్ ను రప్పించి ఆధారాలు సేకరించారు, గ్రామంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘం జరగకుండా రామాయంపేట %జ×% సర్కిల్ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు, సిఐ లక్ష్మి బాబు మాట్లాడుతూ గ్రామ ఉపసర్పంచ్ ఆంజనేయులు పొలం వద్ద హత్య చేసినట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టడం జరిగిందని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు,

## నిస్టేబుల్ ఇంట్లో చోరీ



**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**సత్తుపల్లి మండలం పరిధిలోని గంగారం 15వ బెటాలియన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కొమరం లక్ష్మణరావు బేతపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నారు, మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో సత్తుపల్లి పట్టణం లోజరుగు ఓ వివాహ వేడుక కు హాజరై తిరిగి రాత్రి 12:30 గంటల సమయంలో ఇంటికి చేరుకొనగా గుర్తుతెలియని వ్యక్తులు వంటగది కిటికీ తలుపులు తీసి లోపలకు ప్రవేశించి బీరువాలో ఉన్న 210 గ్రాముల పలు వస్తువులతోపాటు 25 వేల రూపాయల నగదు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించి నట్లు సుమారు బంగారు విలువ 12 లక్షల రూపాయల మేరకు ఉంటుందని బాధితుడు లక్ష్మణరావు పేర్కొన్నారు, బాధితుడు ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,

## ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు బీర్ల అయిలయ్య గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ నాయకులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు ఎం: ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తవిటి హరినాథం, తవిటి శంకర్ గార్లు ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ బీర్ల అయిలయ్య గారి చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం విచ్చేయు భక్తులకు సమాచార కరపత్రం ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా" ప్రియాంక అల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,**ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు భద్రాచలం విచ్చేయు భక్తులకు సమాచార కరపత్రం ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ తయారు చేసిన సమాచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాల సమాచారాన్ని భక్తులు తెలుసుకోవడానికి ఈ కరపత్రం ఉపయోగపడు తుందని చెప్పారు. ఈ కరపత్రంలో దేవస్థానానికి సంబంధించిన సమగ్ర సమాచారంతో పాటు బస్సులు, రైళ్లు సమాచారం, ప్రసాదపు కౌంటర్లు, మరుగుదొడ్లు, పార్కింగ్ స్థలాలు, ప్రాథమిక వైద్య కేంద్రాలు తదితర సమాచారం పొందుపరచడం జరిగిందని చెప్పారు. అలాగే భక్తులకు సమాచారం అందించడానికి సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిపిఆర్వో శ్రీనివాస్, జడ్పి సీఈఓ విద్యాలత, వైద్యాధికారి డాక్టర్ శిరీష, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# తూరుబాక గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం.



**ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు..**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,**

దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దుమ్ముగూడెం మండలానికి చెందిన ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి దుమ్ముగూడెం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన కల్లూరి మహేష్ కారం శ్రీను మహదేవపురం గ్రామానికి చెందిన సోందే రాజు అనే ముగ్గురు యువకులు భద్రాచలం నుండి ద్విచక్ర వాహనంపై లక్ష్మీనగరం వైపు వస్తుండగా దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడింది. దీంతో ముగ్గురుకు తీవ్ర గాయాలయ్యాయి అందులో సోంది రాజు పరిస్థితి విషమంగా ఉంది క్షతగాత్రులను స్థానికులు 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. తదుపరి వివరాలు తెలియాల్సి ఉంటాయి...

# నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా సతీష్ మాదిగ బరిలో

**సీ కే న్యూస్ ప్రతినిధి / కొల్లాపూర్**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా సతీష్ మాదిగ పోటీ డీకే మాదిగ తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో భారతీయ జనతా పార్టీ నుంచి నాగర్ కర్నూల్ పార్లమెంట్ బరిలో దేవని సతీష్ మాదిగ పోటీ చేస్తున్నారని, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ సతీష్ మాదిగ ఒక వర్గానికి పరిమితం కాకుండా నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో డీఎస్ మాస్ అనే సమస్త స్థాపించి బడుగు బలహీన వర్గాల ప్రజలకు, కిరణా షాపులు, క్లాత్ స్టోర్స్, చిరు వ్యాపారులకు కూరగాయల షాపులు, మరియు కొబ్బరి బొండాల షాపులు పెట్టించి వాటికి అయ్యే ఖర్చు తానే భరించి బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేయూతనందించిన వ్యక్తి సతీష్ మాదిగ అని డీకే మాదిగ తెలిపారు అందుకే నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో మాదిగ సామాజిక వర్గం జనాభా ఎక్కువగా ఉన్నందున, సతీష్ మాదిగ చేసిన సేవలను మర్చిపోకుండా సతీష్ మాదిగ కి నాగర్ కర్నూల్ పార్లమెంటు టికెట్ వచ్చేలా మీ వంతు కృషి చేయాలని డీకే మాదిగ విజ్ఞప్తి చేశారు అంతేకాకుండా అచ్చంపేట నియోజకవర్గంలో ఎన్నో ఆలయాలకు విరాళాలు అందించిన నేతగా పేరుగాంచి అక్కడి ప్రజల అండ దండలు పొందిన వ్యక్తి సతీష్ మాదిగ అనీ, అంతేకాకుండా ఎవరైనా ఆపదలో ఉంటే వాళ్ల సమస్య తెలుసుకొని వెంటనే అచ్చంపేట నియోజకవర్గానికి వెళ్లి వాళ్ళ సమస్య వెంటనే తీర్చి, వాళ్లకు




ఎలాంటి సహాయం కావాలో అది రుణ సాయం అనుకోవచ్చు షాపులు పెట్టడం అనుకోవచ్చు ఏది ఏమైనా అచ్చంపేట నియోజకవర్గంలో సతీష్ మాదిగ చేసిన సేవలు మరువలేనివని డీకే మాదిగ తెలిపారు కాబట్టి అచ్చంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైన నాగర్కర్నూల్ పార్లమెంట్ నుంచి కచ్చితంగా ఆశీర్వదించి ఢిల్లీకి పంపుతారని డీకే మాదిగ నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలో ఉన్న అన్ని మండలాల మాదిగ మాల సామాజిక వర్గ ప్రజలకు మరియు ఎస్టి బీసీ మైనార్టీ కులాలకు విజ్ఞప్తి చేశారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గలో ఎప్పుడైనా మాదిగ సామాజిక వర్గం నాయకులే గెలిచారు కాబట్టి ఈసారి



బిజెపి పార్టీ నుంచి సతీష్ మాదిగ కి అవకాశం వస్తుంది కాబట్టి మనం కచ్చితంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయనకి టికెట్ వచ్చేలా ప్రధాని నరేంద్ర మోడీ కి కేంద్ర మంత్రి అమిత్ షా కి విజ్ఞప్తి చేయాలని డీకే మాదిగ ఒక ప్రకటనలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని మండలాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఇతర కులాల వారికి ఆయన ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని హేతుబద్ధంగా సవరించాలి

- ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి
- ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ ఎర్ర శివకుమార్

**చౌటుప్పల్. సీ కే న్యూస్ ప్రతినిధి:**మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం హేతుబద్ధంగా సవరించాలని ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ ఎర్ర శివకుమార్ అన్నారు. మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణాన్ని హేతుబద్ధంగా సవరించాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చౌటుప్పల్ ఎమ్మార్వో హరికృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర శివకుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 9న తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా మహిళలు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని చేయవచ్చు అని ప్రవేశపెట్టారు, కానీ ఈ ఉచిత ప్రయాణంలో చాలా నష్టాలు ఉన్నాయని అందుకని హేతుబద్ధంగా ఈ ఉచిత ప్రయాణాన్ని సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించి ఆర్టీసీ ఆదాయానికి గండి పడకుండా చూడాలని అన్నారు. దీనివలన ధనవంతులైన మహిళ లకు ఉచిత ప్రయాణాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేసే వారికి ఉచిత ప్రయాణాన్ని కల్పించవద్దని అన్నారు. చాలా చోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు ఉచిత బస్సు ప్రయాణం వద్దని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.అలాగే పురుషులకు కూడా ఉచిత బస్సు ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు వాళ్ళకి కల్పించాలని కోరారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల అనేకమంది ఆటో కార్మికులు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని, తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులని వెంటనే ప్రభుత్వం సరైన రీతిలో ఆదుకోవాలని కోరారు. అలాగే ఆటో కార్మికులకు నెలకు 3000 రూపాయల జీవనభృతి కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో




ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు రాపాల వినోద్ యాదవ్, చౌటుప్పల్ మండల నాయకులు జె స్వామి, సిహెచ్ సాయికుమార్, సిహెచ్ నరేందర్, వై శ్రీకాంత్, వై ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయలో అన్నదానం

- డాకాల్ హేమంత్ అమరావతి దంపతులు



**చౌటుప్పల్. సీ కే న్యూస్ ప్రతినిధి:**చౌటుప్పల పురపాలక కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహణలో భాగంగా బుధవారం అన్నదాన కార్యక్రమమును
డాకాల్ హేమంత్ అమరావతి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా అన్నదాన కర్తలు డాకాల్ హేమంత్ మాట్లాడుతూ హిందూ మత సాంప్రదాయాలు ఎన్నో వేల ఏళ్ల నుంచి ఈ పవిత్ర భారతదేశంలో విరజిల్లుతుందని అన్నారు. ఇప్పుడు ప్రపంచ దేశాలలో కూడా అయ్యప్ప మాలధారణ వేస్తూ శబరిమలకు వచ్చి స్వామివారి సన్నిధానంలో ఇడుముడితో వెళ్లి నెయ్యభిషేకం అయ్యప్ప స్వామి వారికి చేపిస్తున్నారు, అయ్యప్ప మాల వేసిన తర్వాత దీక్షలో ఉన్నట్టుగానే సాధారణ జీవితం కూడా ఉండి చెడు అలవాట్లను పూర్తిగా మానివేసి మంచి మార్గంలో నడిచే ప్రయత్నం ప్రతి అయ్యప్ప భక్తులు చేయాలన్నారు.అయ్యప్పలను మన తోటి మనుషులు ఆదర్శంగా తీసుకునే విధంగా నడవాలి అన్నారు. అనంతరం అయ్యప్ప మాలదారులు అన్నదాన కర్తలను శాలువతో సన్మానించారు.
ఈ కార్యక్రమంలో
అయ్యప్ప దేవాలయం మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి, తూర్పాటి శంకర్ గురుస్వామి ,చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ,ఉప్పు ఆంజనేయులు ,పెద్దగొని రమేష్ గౌడ్, అంతటి రాము, పందుల రాజేష్, పస్తాం లింగస్వామి, ఉష్కాగుల నాగరాజు, పల్చ రాజేష్, మాదాని సంపత్, జిట్ట శివకృష్ణ, రామనగొని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముమ్మాటికీ లాభదాయక రాష్ట్రమే

- ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ



**సీ కే న్యూస్ ప్రతినిధి:**రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ నిప్పులు చెరిగారు. రాజకీయ లబ్ది కోసమే తెలంగాణను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అవమానిస్తున్నారు. తెలంగాణ పరువు తీసే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే.. కానీ రాజకీయ లబ్ది కోసం విమర్శలు చేయడం సరికాదు. తెలంగాణ ముమ్మాటికీ లాభదాయక రాష్ట్రమే అని అక్బరుద్దీన్ తేల్చిచెప్పారు.
శాసనసభలో అక్బరుద్దీన్ మాట్లాడుతూ.. రాష్ట్ర అప్పుల కుప్పగా మారిందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. తెలంగాణ వస్తే అంధకారమేనని గతంలో కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ వచ్చాక విద్యుత్, తాగునీరు.. అన్నీ వచ్చాయి. అప్పులు పెరిగినా.. అభివృద్ధి కూడా గణనీయంగా జరిగింది. 55 ఏండ్లలో జరగని అభివృద్ధి ఈ పదేండ్ల కాలంలో జరిగింది. రాష్ట్రంలోనే కాదు.. కేంద్రంలోనూ అప్పులు పెరిగాయి. శ్వేతపత్రం విడుదల వెనుక ఉద్దేశం ఏంటో ప్రభుత్వం చెప్పాలి. రాజకీయాల కంటే రాష్ట్ర సమగ్రతను కాపాడటం మన మొదటి కర్తవ్యం అయి ఉండాలి అని అక్బరుద్దిన్ అన్నారు.

## ప్రభుత్వం ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలి

- తెలంగాణ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్



**వలిగొండ సీ కే న్యూస్ ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాల ప్రజలు రాష్ట్ర సాధనలో భాగమై రాష్ట్రాన్ని సాధిస్తే దురదృష్టవశాత్తు గత ప్రభుత్వం ప్రజలను ప్రజలను ఉద్యమకారులను అమరుల కుటుంబాలను పట్టించుకోకపోవడం వలన ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని ఈ తీర్పు నిజంగా ప్రజాస్వామ్యం అంటే ఏంటో తెలిపోయినదని ఇప్పటికైనా గత ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను తెలుసుకొని నడవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు గత ప్రభుత్వం తెలంగాణ చరిత్రను లేకుండా చేయాలని ఉద్యమకారుల ఊసే ఎత్తలేదని, అమరుల కుటుంబాలను పట్టించుకోలేదని త్యాగాలు అంటే ఏందో తెలుసుకోకుండా బలిదానాలకు ఉన్న విలువ తెలుసుకోకుండా త్యాగాలను బలిదానాలను అవహేళన చేసిన ఉద్యమ ద్రోహులను పక్కన పెట్టుకుంటే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని తెలిపోయిందన్నారు కనీసం ఉద్యమకారులను గౌరవించని అమరుల కుటుంబాలను జ్ఞాపకం చేయని గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వీరులనే త్యాగాలనే ఎగతాళి చేస్తే తెలంగాణ రాష్ట్రం కన్నెర్ర చేసిందని గుర్తించుకోవాలి అని ఆయన అన్నారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యమకారులను అమరులను గుర్తిస్తామని ప్రకటించడం సంతోషంగా ఉన్నదని ప్రభుత్వం ఉద్యమకారులకు మాట ఇచ్చిన ప్రకారంగా 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ మిగతా రాయితీలు వెంటనే అమలు చేయాలని మాట నిలబెట్టుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# 'ప్రభుత్వ వ్యతిరేకత'పై బీజేపీ విజయం

'జో జీతా వోహి సికందర్ ' (ఎవడు గెలిస్తే వాడే రాజు) – ఇది, ఎన్నికల రాజకీయ ప్రాథమిక సూత్రం. ఆరు నెలల క్రితం కర్ణాటక ఓటర్ల తిరస్కృతికి గురైన అనంతరం భారతీయ జనతా పార్టీ 'డబుల్ ఇంజన్' గొప్పలు ప్రశ్నార్థకమయ్యాయి. ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో ఘన విజయం తరువాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహోత్సాహంతో 'అధికారంలో ఉన్న ప్రభుత్వానికి అనుకూల పవనాలను సృష్టించడంలో' తమ పార్టీ ఎలా సఫలమయిందో ఉద్ఘోషించారు. తమ ప్రత్యర్థులకు సాధ్యంకాని దానిని తాము సుసాధ్యం చేశామని సగర్వంగా ప్రకటించారు. ఇటీవల ఐదు రాష్ట్రాల శాసనసభలకు జరిగిన ఎన్నికలలో నాలుగు రాష్ట్రాలలో అధికార పక్షాలు ప్రజా తిరస్కృతికి గురయ్యాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేలలో 50 శాతం మందికి పైగా ఓడిపోయారు. ఎన్నికల ఫలితాలను నిర్ణయించడంలో ప్రభావశీల అంశం అయిన 'ప్రభుత్వ వ్యతిరేకత' అవరోధాన్ని తమ పార్టీ మాత్రమే అధిగమించగలిగిందని మోదీ పేర్కొన్నారు.

చారిత్రకంగా కూడా ఎన్నికల గణాంకాలు మోదీ వాదనను బలపరుస్తున్నాయి. 1991 నుంచి 10 కంటే ఎక్కువ పార్లమెంటరీ స్థానాలు ఉన్న రాష్ట్రాలలో అధికారం చెలాయించిన 40 కాంగ్రెస్ ప్రభుత్వాలలో కేవలం 7 మాత్రమే తిరిగి ఎన్నికయ్యాయి. కాంగ్రెస్‌కు భిన్నంగా 39 బీజేపీ ప్రభుత్వాలలో 22 మళ్లీ ప్రజామోదాన్ని పొందాయి. వరుసగా రెండుసార్లు గెలిచిన 7 కాంగ్రెస్ ప్రభుత్వాలలో కేవలం ఒకే ఒక్కటి మాత్రమే మూడోసారి అధికారంలోకి రాగా, 17 బీజేపీ ప్రభుత్వాలలో 10 మళ్లీ ఎన్నికయ్యాయి. ఆసక్తికరమైన విషయమేమిటంటే ప్రాంతీయ పార్టీలు ఈ విషయంలో జాతీయ పక్షాల కంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించాయి. వాటి నాయకత్వంలోని ప్రభుత్వాలు పలుమార్లు వరుసగా గెలుపొందాయి. ప్రశ్న ఏమిటంటే ప్రభుత్వ వ్యతిరేకతను బీజేపీ, ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ కంటే ఎలా సమర్థంగా ఎదుర్కోగలిగాయి?

ప్రథమంగా చెప్పవలసింది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జనసమ్మోహన శక్తి. ఒక దశాబ్ద కాలంగా మోదీ ప్రజాకర్షణ శక్తి బీజేపీకి ఒక స్పష్టమైన, సుస్థిరమైన అనుకూలతను నెలకొల్పింది. ఇందిరాగాంధీ అనంతరం అఖిల భారత స్థాయిలో తిరుగులేని నేతగా వెలుగొందుతూ తన వ్యక్తిగత ప్రభావంతో రాష్ట్రాల ఎన్నికలలో సొంత పార్టీకి గణనీయమైన విజయాలను సాధించిపెడుతున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోదీయే. ముఖ్యంగా హిందీ రాష్ట్రాలలో ఆయనకు లభ్యమవుతున్న ప్రజాదరణ (స్వరాష్ట్రమైన గుజరాత్‌ను మినహాయిస్తే) మరే ఇతర రాష్ట్రంలో పొందుతున్న ప్రజా మద్దతు కంటే చాలా అత్యధికంగా ఉంటోంది. మోదీ మాటను ప్రజలు సంపూర్ణంగా విశ్వసి?స్తున్నారు. ఇచ్చిన హామీలను ఆయన తప్పక నెరవేరుస్తారని గట్టిగా నమ్ముతున్నారు. ఈ కారణంగానే ఓటర్లు ఆయన పార్టీని ప్రతీ ఎన్నికలలోనూ బలపరుస్తున్నారు. బీజేపీ ప్రభుత్వాలపై, ముఖ్యంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలపై స్థానికంగా ఉన్న వ్యతిరేకతను అధిగమించేందుకు మోదీ ప్రభావం అమితంగా దోహదం చేస్తోంది. బీజేపీకి అనుకూలంగా పని చేస్తున్న రెండో అంశం ఓటరు 'లాభార్థి' కావడం. మరింత స్పష్టంగా చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తోన్న వివిధ సంక్షేమ పథకాలు సమకూరుస్తున్న లబ్ధి ఎన్నికల క్రీడాసూత్రాలను పునర్ నిర్వచించాయి. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల జాబితాల ఆధారంగా బీజేపీ తనకొక ఓటు బ్యాంకును సృష్టించుకోవడంలో సఫలమయింది. సంప్రదాయ అస్తిత్వ రాజకీయాలకు అతీతమైన ఓటుబ్యాంకు అది. ఓటర్లు 'లాభార్థులు' కావడమే అందుకు ప్రధాన కారణం. బీజేపీలో మోదీ ఆరాధన అవధులులేకుండా పెరిగిపోయిం దనడంలో సందేహం లేదు. అయితే రాష్ట్ర స్థాయి పార్టీ నాయకత్వాలలో ఒక నిర్దిష్ట గతిశీలత, క్రియాశక్తిని నెలకొల్పడంలో బీజేపీ జాతీయ నాయకత్వం గణనీయంగా సఫలమయింది. ఇది ఆ పార్టీకి సానుకూలంగా తోడ్పడుతున్న మూడో అంశం. ఇందుకు కొన్ని సందర్భాలలో నిర్దాక్షిణ్య పద్ధతులను అనుసరించవలసివచ్చినప్పటికీ పార్టీకి మేలు జరుగుతుందనడంలో సందేహం లేదు. మూడు ఉత్తరాది రాష్ట్రాలలో కొత్త ముఖ్యమంత్రుల ఎంపిక ఈ విషయాన్నే రుజువు చేసింది. నిరంతర మేధోమథనం, ఇబ్బందుల నెదుర్కొనే ఉన్ముఖత బీజేపీని ప్రత్యర్థి పక్షాల కంటే భిన్నంగా నిలబెడుతున్నాయి. కొత్తమంత్రుల ఎంపిక పార్టీ అధిష్ఠానవర్గం అధికార దర్పానికి తార్కాణం కావచ్చుకాని, పాత నాయకులను పక్కన పెట్టడం, కొత్త నేతలకు అవకాశం కల్పించడంలో అనుసరిస్తున్న పద్ధతులు ఆమోదయోగ్యమైన ఫలితాలనిస్తున్నాయి. అధికార బదిలీ సుగమంగా జరిగేందుకు కులపరమైన అనుబంధాలు, మరీ ముఖ్యంగా హిందుత్వ స్ఫూర్తిని చక్కగా ఉపయోగించుకోవడం జరుగుతోంది. ఈ అసాధారణ ప్రయోగాలు అన్నీ సఫలమయ్యాయని చెప్పడానికి వీలులేదు. అయితే యోగి ఆదిత్యనాథ్, హిమంత బిశ్వశర్మ లాంటి శక్తిమంతుల ఉత్థానానికి అవి విశేషంగా దోహదం చేశాయి. అంతేకాకుండా బీజేపీ తన నాయకత్వ శ్రేణుల్లో క్రమంగా తరం మార్పుకు సంసిద్ధమవుతున్న వైనానికి అవి నిదర్శనాలుగా కనిపిస్తున్నాయి. బీజేపీతో పోల్చినప్పుడు ఇందిరాగాంధీ హయాం నుంచీ ప్రచలితంగా ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సంస్కృతి పూర్తిగా భిన్నమైనది. ప్రాంతీయ సాత్రాప్‌ల ఆవిర్భావానికి కాంగ్రెస్ హైకమాండ్ పూర్తిగా వ్యతిరేకం. కీర్తిశేషుడు వైఎస్ రాజశేఖర రెడ్డి మాత్రమే అందుకు ఒక మినహాయింపు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. సాపేక్షంగా ఆయన స్వతంత్రంగా వ్యవహరించేవారు. ప్రజల నుంచి లభించిన మద్దతుతోనే ఆయన శక్తిమంతమైన నాయకుడుగా వెలుగొందారు. ఇతర రాష్ట్రాలలోనూ గట్టి నాయకులు లేక పోలేదు. అయితే పార్టీలో ముఠాల కుమ్ములాటలు వారి నాయకత్వాన్ని బలహీనపరిచాయి. పైగా ఇటీవలి కాలంలో కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం బలహీనపడడంతో అంతర్గత వివాదాల పరిష్కార యంత్రాంగం ప్రభావశీలత కూడా బాగా తగ్గిపోయిందన్నది వాస్తవం. రాజస్థాన్‌లో గెహ్లాత్, పైలట్‌ల మధ్య అధికార కుమ్మలాటలను నివారించడంలో కాంగ్రెస్ అధిష్ఠానం వైఫల్యమే అందుకొక తార్కాణం. చివరకు ఛత్తీస్‌గఢ్‌లో భూపేష్ బాఘేల్, టిఎస్ సింగ్‌దేవ్‌ల మధ్య వివాదాలను పరిష్కరించడంలో విఫలమయింది. అందుకు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించింది. సంస్థాగత పటిష్ఠత, అపార ఆర్థిక వనరులు, సైద్ధాంతిక స్పష్టత అనేవి ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించడంలో బీజేపీకి ఎనలేని స్థాయిలో తోడ్పడిన నాలుగో అంశం. ఆర్థిక వనరులు పుష్కలంగా ఉండడంతో పాటు పోలింగ్ బూత్ స్థాయిలో నిబద్ధులు అయిన కార్యకర్తలు సైతం పెద్ద సంఖ్యలో ఉండడం వల్లే మధ్యప్రదేశ్‌లో బీజేపీ ఘనవిజయం సాధించగలిగింది. సైద్ధాంతిక ప్రేరేపితులు అయిన ఆ కార్యకర్తలు అందరూ సామాజిక మాధ్యమాల ద్వారా ఓటర్లతో నిరంతర సంబంధాలను కలిగి ఉండడం పార్టీ గెలుపునకు విశేషంగా తోడ్పడింది. సంఘ్ పరివార్ అనుబంధ సంస్థల నుంచి తీసుకున్న ఆ కార్యకర్తల బలిమితో సమాజంలోని అట్టడుగుస్థాయి ఓటర్లతో కూడా బీజేపీ పటిష్ఠ సంబంధాలను నెలకొల్పుకోగలుగుతోంది. కొన్ని ప్రాంతీయ పక్షాలకు కూడా కార్యకర్తల బలం అపారంగా ఉండడం వల్లే ప్రజల్లో బాగా పాదుకు పోయిన ఆ పార్టీలను బీజేపీ ఓడించలేక పోతుందని చెప్పవచ్చు. వర్తమాన రాజకీయాలలో ఇదొక ఆసక్తికరమైన వాస్తవం. మహా శక్తిమంతమైన బీజేపీ ఎన్నికల యంత్రాంగాన్ని నిలువరించి, ఎన్నికలలో పై చేయి సాధించడమనేది కాంగ్రెస్‌కు అసాధ్యంగా ఉన్నది. కారణమేమిటి? బీజేపీకి దీటుగా సొంత సమాంతర ఎన్నికల నిర్వహణ వ్యవస్థ లేకపోవడమేనని చెప్పి తీరాలి. ముఖ్యంగా హిందీ రాష్ట్రాలలో క్షేత్ర స్థాయిలో ప్రజలను సమీకరించడంలో బీజేపీ శక్తిసామర్థ్యాలు అపారమైనవి. పైగా ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్న తీరు తెన్నులు పూర్తిగా భిన్నమైనవి. ప్రచార ఘట్టం తుది దశలో పార్టీ జాతీయనాయకుల సభలతో ఓటర్లను ఆకట్టుకునే రోజులు గతించాయి. ఓటర్లతో ఆన్‌లైన్ ద్వారాగానీ, వాట్సాప్ గ్రూపుల ద్వారాగానీ లేదా విలక్షణ వైయక్తిక అనుబంధాలను నెలకొల్పుకోవడం ద్వారాగానీ సదా సంబంధాలలో ఉండడమే ఇప్పుడు ఎన్నికల వ్యవహారాలలో ఒక కీలక, ప్రభావశీల, నిర్ణయాత్మక అంశంగా ఉందనేది ఎవరూ కొట్టివేయలేని సత్యం. ప్రధాని మోదీ, పోలింగ్ బూత్‌స్థాయి బీజేపీ కార్యకర్తలతో ఎన్నిసార్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంభాషించారో గమనించారా? మరి కాంగ్రెస్ ఎలా వ్యవహరించింది? కార్యకర్తలతో నిరంతర సంస్థాగత సంబంధాలను నెరపడమెలాగో అదింకా నేర్చుకోవలసి ఉంది.

# ప్రొటీన్ ఎక్కువ తీసుకుంటున్నారా..? అయితే ఈ సమస్యలు వస్తాయి.. జాగ్రత్త..!




మానవుని శరీరానికి ప్రోటీన్లు చాలా అవసరం. వీక్ గా ఉన్నప్పుడు కానీ.. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు గానీ డాక్టర్లు ప్రోటీన్లు ఉండే పదార్థాలు వాడాలని సూచిస్తారు. శరీరానికి అవసరమైన సూక్ష్మపోషకాల్లో ప్రోటీన్ ఒకటి. ప్రోటీన్ అమైనో ఆమ్లాలుగా విచ్ఛిన్నం కావడం వల్ల శరీరంలో కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది. దీనితో పాటుగా ఇది హార్మోన్లను నియంత్రిస్తుంది. అలాగే న్యూరోట్రాన్స్మిటర్లు, రోగనిరోధక పనితీరుకు కూడా చాలా అవసరమవుతుంది. అయితే ప్రొటీన్లు ఎక్కువగా వాడటం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయో తెలుసుకుందాం. ముఖ్యంగా ప్రొటీన్లు ఎక్కువగా కలిగిన ఆహారం తింటే బరువు తగ్గొచ్చని డాక్టర్లు చెబుతుంటారు. కానీ అలాంటి ఆహారం తిన్నప్పుడు స్వల్పంగా అయితే బరువు తగ్గుతారు.. కానీ భవిష్యత్ లో మళ్లీ బరువు పెరగడానికి ఆస్కారం ఉంటుంది. ఎందుకంటే శరీరంలో కొవ్వువలే ఎక్కువ ప్రోటీన్ నిల్వ ఉండటంతో.. అమైనో ఆమ్లాల పరిణామం పెరుగుతుంది. దీంతో మళ్లీ బరువు పెరిగేందుకు ఛాన్స్ ఉందంటున్నారు ఆరోగ్య నిపుణులు. జంతువులతో వచ్చే ప్రోటీన్ తీసుకుంటూ, ఆహారంలో పండ్లు, కూరగాయలు వంటి ఫైబర్ ఎక్కువగా ఉండే మొక్కల ఆహారాన్ని తీసుకోకపోతే.. మీకు మలబద్ధకం సమస్య వచ్చే అవకాశం ఉంది. అలాగే ఉబ్బరం వంటి ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తాయి. అంతేకాకుండా ప్రోటీన్లు అధికంగా తీసుకోవడం వల్ల నోటి నుంచి దుర్వాసన వస్తుంది. ముఖ్యంగా

కార్బోహైడ్రేట్లను బాగా తగ్గించినప్పుడు వాసన మరింత ఎక్కువవుతుంది. ఫైబర్ లేని పాలు, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని ఎక్కువ మొత్తంలో తీసుకుంటుంటే మీకు విరేచనాల సమస్య వచ్చే అవకాశం ఉంది.

అయితే ఒక వ్యక్తి వారి వయస్సు, లింగం, శరీర బరువు, శరీర కూర్పు, శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి శారీరక శ్రమలో పాల్గొనకపోతే.. వారు వారి శరీర బరువులో కిలోగ్రాముకు కనీసం 0.8 గ్రాముల ప్రోటీన్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. మీరు రోజులో 1 గంట పాటు వ్యాయామాలు చేస్తే మీ శరీరంలోని 3 కిలోలకు 1.2 నుంచి 1.7 గ్రాముల ప్రోటీన్ ను తీసుకోవాలంటూ ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# తిండి విషయంలో ఈ తప్పులు చేయొద్దు!

## మానవాళి ఆరోగ్యంపై తిండి అలవాట్ల ప్రభావం

## ఆహారపు అలవాట్లు ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయంటున్న పరిశోధకులు

## మధ్యాహ్న భోజన విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచన

మానవుల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అనేక అంశాలలో తిండి అలవాట్లు కూడా ముఖ్యమైనవే. ఆహారపు అలవాట్లు వ్యక్తుల ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయని పరిశోధకులు అంటున్నారు. తిండి విషయంలో చేసే కొన్ని తప్పులు చిన్నవే అయినా దీర్ఘకాలంలో చేటు చేస్తాయని, ప్రమాదకర జబ్బులకు దారితీస్తాయని చెబుతున్నారు. ఆహారం విషయంలో కొన్ని అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా మధ్యాహ్న భోజనం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

అవేంటో చూద్దాం...

ఉదయం అల్పాహారం తినకుండా మధ్యాహ్న భోజనం పీకల దాకా లాగించడం
తిన్నవెంటనే పనిచేయడం
మంచినీరు తక్కువగా తీసుకోవడం
పిచ్చిపట్టినట్టుగా తినడం
నిర్దిష్ట సమయం అంటూ లేకుండా ఎప్పుడంటే అప్పుడు లంచ్ చేయడం.
మధ్యాహ్న భోజన సమయంలో కనీసం స్నాక్స్ అయినా తీసుకోకపోవడం
లంచ్ లో ఎప్పుడూ జంక్, ప్రాసెస్డ్ ఫుడ్ తినడం
మధ్యాహ్నం భోజనం చేయాల్సిన సమయంలో టీ, కాఫీలు తాగడం
హడావిడిగా తినడం
పోషక విలువలున్న ఆహారానికి లంచ్ లో చోటివ్వకపోవడం
లంచ్ కు ఓ ప్రణాళిక అంటూ లేకపోవడం
మధ్యాహ్న భోజనంలో సమతుల ఆహారం తీసుకోకపోవడం

ఈ అలవాట్లన్నీ అప్పటికప్పుడేమీ ప్రభావం చూపవు, కానీ నిదానంగా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి మొదట్లో వీటి లక్షణాలు ఓ మోస్తరుగానే అనిపించినా, కాలక్రమంలో కోలుకోలేనంతగా నష్టం వాటిల్లుతుంది.

సరైన రీతిలో మధ్యాహ్న భోజనం చేయకపోతే శరీరం తగినంత మోతాదులో కీలక విటమిన్లను, ఖనిజలవణాలను స్వీకరించలేదు. అస్తవ్యస్త భోజన సమయాలు మొదట జీర్ణవ్యవస్థను నాశనం చేస్తాయి. దాంతో ఉదరంలో జీర్ణరసాల ఉత్పత్తిలో సమతుల్యత ఉండదు. మొదట్లో చిన్న సమస్యలే అనుకున్నవి ఆ తర్వాత తీవ్రస్థాయికి చేరతాయి.

ప్రధానంగా, సక్రమమైన తిండి అలవాట్లు లేకపోతే మధుమేహం బారినపడే ముప్పు ఎక్కువ. సరైన సమయంలో ఆహారం తీసుకోకపోవడం, మధ్యాహ్న భోజనం వరకు పరగడుపునే ఉండడం శరీరంలో ఇన్సులిన్ స్థాయులను కుదుపులకు గురిచేస్తాయి. దాంతో బ్లడ్ సుగర్ హెచ్చుతగ్గులకు లోనవుతుంది.


ఇక, కొన్ని రకాల ఆహార పదార్థాలు క్యాన్సర్ కు దారితీస్తాయి. ఒబేసిటీతో పాటు 13 రకాల క్యాన్సర్లకు అనారోగ్యకర ఆహారమే కారణమని పరిశోధకులు గుర్తించారు. మెనింజియోమా, థైరాయిడ్, అడెనోకార్సినోమా, ఈసోఫేగస్, మల్టీపుల్ మైలోమా, కిడ్నీ, యూట్రస్, ఓవరీ, లివర్, గాల్ బ్లాడర్, ఉదరం, ప్యాంక్రియాస్, బ్రెస్ట్ క్యాన్సర్ లకు అనారోగ్యకరమైన తిండికి సంబంధం ఉందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

మధ్యాహ్న భోజనంలో బలమైన పోషకాహారం తీసుకోకపోతే గుండె బలహీనపడుతుంది. అదే సమయంలో గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఉప్పు మోతాదు మించరాదు. ప్రతిరోజు పెద్దవాళ్లు 2,300 ఎంజీ కంటే ఎక్కువ ఉప్పు తీసుకోరాదు. అయితే ప్రస్తుతకాలంలో ప్యాకేజ్డ్ ఫుడ్స్ రూపంలో మనకు తెలియకుండానే ఉప్పు అధికంగా తీసుకుంటున్నాం. ఆరోగ్యకరమైన ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సోడియం వినియోగాన్ని నియంత్రించవచ్చు.

# కాంతారా సీక్వెల్ లో అవకాశం ఇవ్వండి ప్లీజ్..! పాయల్ రాజ్ పుత్

**చాప్టర్ 1 లో చాన్స్ కోసం డైరెక్టర్ రిషబ్ శెట్టికి విజ్ఞప్తి**
**సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన హీరోయిన్.. రీట్వీట్ చేస్తున్న ఫ్యాన్స్**
**ఇటీవల మంగళవారం సినిమాతో హిట్ కొట్టిన పాయల్**

కాంతారా సీక్వెల్ లో నటించాలని ఉందంటూ ప్రముఖ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ తన మనోగతం వెల్లడించారు. ఆ సినిమా హీరో, దర్శకుడు రిషబ్ శెట్టికి ఈమేరకు ఓ రిక్వెస్ట్ కూడా పెట్టారు. సోషల్ మీడియాలో పాయల్ రాజ్ పుత్ చేసిన పోస్ట్ ఇప్పుడు వైరల్ గా మారింది. కాంతారా సినిమా సృష్టించిన రికార్డుల గురించి తెలిసిందే. విడుదలైన ప్రతీ భాషలోనూ సూపర్ హిట్ గా నిలిచింది. ఇక ఈ సినిమాకు లభించిన ప్రేక్షకాదరణ చూసి డైరెక్టర్ రిషబ్ శెట్టి కాంతారాకు సీక్వెల్ రూపొందిస్తున్నారు. కాంతారా సీక్వెల్ కు 'చాప్టర్ 1' టైటిల్ ఖరారు చేశారు. ప్రస్తుతం ఈ సినిమాలో ఆర్టిస్టుల ఎంపిక జరుగుతోంది. ఈ విషయాన్ని కాంతారా టీమ్ మీడియా ముఖంగా ప్రకటించి, ఆడిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపింది. దీంతో హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ తనకు అవకాశం ఇవ్వాలని రిక్వెస్ట్ చేసింది. ఆర్ఎక్స్ 100 సినిమాతో పాయల్ రాజ్ పుత్ కు మంచి క్రేజ్ లభించింది. ఇటీవల పాయల్ నటించిన క్రైమ్ థ్రిల్లర్ సినిమా 'మంగళవారం' కూడా హిట్ టాక్ సంపాదించుకుంది. దీనిపై సంతోషం వ్యక్తం చేసిన పాయల్ రాజ్ పుత్.. కాంతారా చాప్టర్ 1 సినిమాకు ఆడిషన్స్ జరుగుతున్న విషయాన్ని ప్రస్తావించింది. ఈ సినిమాలో నటించాలని ఉందని, తనకు ఆడిషన్ కు సమయం ఇవ్వాలని రిషబ్ శెట్టిని కోరింది. 'మంగళవారం' సినిమాలో తన నటనను చూడాలని విజ్ఞప్తి చేస్తూ ట్వీట్ చేసింది. రిషబ్ శెట్టితో పాటు హొంబలె ఫిల్మ్స్ ను కూడా ట్యాగ్ చేసింది. దీంతో పాయల్ అభిమానులు దీనిని రీట్వీట్ చేస్తూ అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. తన అభిమానుల రియాక్షన్ పై స్పందించిన పాయల్.. అందరికీ ధన్యవాదాలు తెలిపారు.





మెస్మరైజింగ్ సిమ్రాన్ చౌదరి చీర క్లిక్‌లు

## రాశి ఖన్నా క్లిక్‌లను తిప్పికొడుతోంది



## చూపులతో చంపేస్తున్న మహేష్ హీరోయిన్



మహేష్ బాబు, సుకుమార్ కాంబోలో రూపొందిన 1 - నేనొక్కడినే సినిమాలో హీరోయిన్ గా నటించడం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఈ అమ్మడు తెలుగు లో ఆశించిన స్థాయిలో సక్సెస్ లను సొంతం చేసుకోలేదు. దాంతో బాలీవుడ్ వైపు అడుగులు వేసింది. అక్కడ మంచి ఆఫర్లు ఈ అమ్మడు దక్కించుకుంది.

హిందీ సినిమా ఇండస్ట్రీలో కూడా ఈ అమ్మడికి మొదట ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాలేదు. కానీ అక్కడ కంటిన్యూ ప్రయత్నాలు చేసిన ఈ అమ్మడు లక్కీగా వరుస ఆఫర్లు దక్కించుకుంది. ఈ మధ్య కాలంలో బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో ఈ అమ్మడు నిలిచింది.

సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో రెగ్యులర్ గా వైరల్ అవుతూ ఉండే కృతి సనన్ తాజాగా వైట్ డ్రెస్ లో అల్ట్రా స్టైలిష్ లుక్ లో అలరించింది. క్లోజప్ లో కృతి సనన్ అందాన్ని చూసి ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే. తాజాగా ఈ ఫోటో షూట్ తో ఆ విషయాన్ని కృతి సనన్ నిరూపించింది.

ఆదిపురుష్ సినిమాలో జానకి పాత్రలో నటించి తెలుగు ప్రేక్షకులతో పాటు అన్ని భాషల ప్రేక్షకులను అలరించిన కృతి సనన్ తాజా ఫోటో షూట్ లో కవ్వించే చూపులతో చంపేస్తుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముందు ముందు తెలుగు లో కృతి మరిన్ని సినిమాలు చేయాలని టాలీవుడ్ సినీ ప్రేక్షకులు కోరుకుంటున్నారు.